కేడీసీసీబీ ఏర్పాటుకు స్థల పరిశీలన



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలో కెడీసీసీబీ బ్యాంకును ఏర్పాటు చెసేందుకు గ్రామ పంచాయితి షాపింగ్ కాంప్లెక్స్ షెటర్లను శనివారం ప్యాక్స్ ఛైర్మన్ పెర్యాల దెవేందర్‌రావుతో కలిసి కెడీసీసీబీ సీఈవో ఎన్.సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజల ఆర్థిక పరిస్థితులను గూర్చి, శాఖ ఏర్పాటు చెసేందుకు అనుకూలమైన షెటర్‌ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు సహకారంతో కెడీసీసీబీ అధ్యక్షుడు కొండూరి రవీందర్‌రావు సూచన మేరకు నూతనంగా మండల కేంద్రంలో బ్యాంకును ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఫ్యాక్స్ సీఈవో ముంజ మల్లిఖార్జున్, వార్డు సభ్యులు వేల్పుల వెంకటస్వామి, కారోబార్ అనిల్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ 1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం 5 మార్చి 2023

అన్నదమ్ముల గొడవ.. సీసీరోడ్డు ధ్వంసం



నవతెలంగాణ - చిన్నకోడూరు

చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామంలో రూ.10 లక్షలతో శుక్రవారం సీసీరోడ్డు వేశారు. ఈ క్రమంలో మూర్తి రాజిరెడ్డి ఇంటి ముందు వేసిన సీసీరోడ్డును రాజిరెడ్డి సోదరులు భూపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి కలిసి తమ స్థలంలో సీసీ ఎలా వేయించావని రాజిరెడ్డితో వాదోపవాదానికి దిగారు. సీసీరోడ్డును ధ్వంసం చేశారని మూర్తి రాజిరెడ్డి తెలిపారు. ఈ విషయమై గంగాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేశ్‌ను వివరణ కోరగా సీసీరోడ్డును ధ్వసం చేసిన వ్యక్తులకు నోటీసులు జారీ చేశామన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

సర్పంచ్‌ను సన్మానించిన ముదిరాజ్ సంఘ సభ్యులు



నవ తెలంగాణ-మిరుదొడ్డి

మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో గత మూడు రోజుల నుండి పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణోత్సవాన్ని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం కల్యాణోత్సవంలో భాగంగా సర్పంచ్ భారతీ భూపతి గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ భారతి భూపతి గౌడ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావనను కలిగి ఉండాలన్నారు. గ్రామస్తులంతా సుఖ సంతోషాలతో ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని కోరుకోవడం జరిగిందన్నారు. అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని అన్నారు. అమ్మవారి కృపా కటాక్షాలు ప్రతి ఒక్కరికి ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ ఆలయ కమిటీ, సంఘ సభ్యులు, పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



నవ తెలంగాణ - దౌల్తాబాద్

మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల లింగరాజుపల్లిలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయు లుగా తమ బాధ్యతలను నిర్వర్తించారు. తోటి విద్యార్థు లకు పాఠాలు బోధించారు. మండల విద్యాధికారి విధులు ఎం.నికిత హెడ్మాస్టర్ గా డి.సందీప్ పిఈటి. సాత్విక్ ,హర్షిత్ ఉపాధ్యాయులుగా హారిక, కృపాకర్, అంకిత ,మేఘన, రుచిత, మాటినా నిర్వర్తించారు. ఇట్టి కార్యక్రమానికి మండల విద్యాధికారి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు హాజరయ్యారు.

మండల బట్టల వర్తక సంఘం నూతన కమిటీ నియామకం

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద శనివారం మండల బట్టల వర్తక సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉప్పరపల్లి రాజేశం, ఉపాధ్యక్షులుగా చీరాల మనోహర్, కార్యదర్శిగా బైరినేని సుకుమార్, కోశాధికారిగా వడ్డెపల్లి సతీష్‌లను ఎన్నికయ్యారు. అధ్యక్షుడు, కార్యదర్శిలు మాట్లాడుతూ సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి తప్పక కృషి చేస్తామన్నారు. తమ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యవర్గ సభ్యులుగా వడ్డెపల్లి శ్రీనివాస్, వడ్డెపల్లి హనుమంత్, గాజుల గిరిధర్, వేముల అంబదాస్, గొట్టం తిరుపతి రెడ్డి, వలస బాలరాజు, వలస రాజశేఖర్, నితిన్, రఫీ, జాలిగాం భాస్కర్, సురేందర్‌రెడ్డి, రాంమ్మోహన్‌రెడ్డి, వ డ్డెపల్లి రఘుపతి, జాలిగాం సంపత్, లక్ష్మిలను ఎన్నుకున్నారు.


బాధిత కుటుంబాలకు అండగా ఏఎంసీ చైర్పర్సన్



నవతెలంగాణ-రాయపోల్

బాధిత కుటుంబాలకు తమ వంతు చేయూతనందించి ఆసరాగా నిలబడతామని ఏఎంసీ చైర్ పర్సన్ ఇప్ప లక్ష్మీ అన్నారు. శనివారం రాయపోల్ మండలం రామారం గ్రామంలో బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామారం గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ పేరుమణి స్వామి అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. స్వామి చిన్న వయసులోనే అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. ఎలుక రామయ్య కుటుంబాన్ని పరామర్శించి 4 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్య, గ్రామ సర్పంచ్ సరోజ హనుమంతు వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సందీప్ రెడ్డి, చంద్రారెడ్డి, వార్డ్ మెంబర్లు ఎలుక స్వామి, భక్కోళ్ల నర్సయ్య, జోన్నోజి నాగులు, గ్రామ ప్రెసిడెంట్ దుర్గయ్య, కుసుగారు స్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం



- పది పరీక్షలకు గట్టి ప్రిపరేషన్
- ప్రత్యేక తరగతుల...స్టడీ అవర్స్
- కరోనా తర్వాత వంద శాతం సెలబస్
- ఉపయోగపడుతున్న అల్పాహారం
- వంద శాతం రిజల్ట్ కోసం ప్రత్యేక కార్యాచరణ
- పోటీ పడుతున్న మూడు జిల్లాల విద్యా శాఖలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉతీర్ణత సాధించడమే లక్ష్యంగా విద్యా శాఖ పనిచేస్తుంది. ముందస్తు ప్రత్యేక కార్యాచరణతో పదో తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్దం చేస్తుంది. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు సైతం కరోనా తర్వాత ఆరు పేపర్ల పరీక్ష రాయనున్నందున పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో వంద శాతం ఉత్తీర్ణ సాధించడం ద్వారా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకుతో నిలవాలని విద్యా శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈవిద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులపై విద్యా శాఖ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోంది. వంద శాతం ఫలితాలు సాధించేందుకు సన్నద్ధం చేస్తుంది. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూల్స్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యేందుకు కావాల్సిన ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు. పదో తరగతిలో 10 జీపీయే సాధిస్తే ఇంటర్ ఆ తర్వాత ఉన్నత చదువుల్లో రాణించేందుకు ఎక్కువ అవకాశాలున్నాయి. అందుకే పదో తరగతి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. ఏప్రిల్ 3 నుంచి పదో తరగతి పరీక్షలున్నందున విద్యార్థులు ప్రిపేర్ అవుతున్నారు.

ప్రత్యేక కార్యాచరణ

పరీక్షల కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నారు. గత నవంబర్ 16 నుంచే కార్యాచరణ మొదలైంది. ఉదయం 8.45 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి. డిసెంబర్ నాటికే సెలబస్ భోధించడం పూర్తి చేశారు. రెండో దశ కార్యాచరణ కూడా మొదలైంది. ఆదివారం వారాంతపు పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థులు ఏ స్థాయిలో సన్నద్ధమయ్యారనే విషయాన్ని అంచనా వేస్తున్నారు. వెనకబడిన వానిని ఉపాధ్యాయులు దత్తత తీసుకున్నారు. పిల్లలు రోజూ స్కూల్‌కు వచ్చేలా శ్రద్ధ తీసుకుంటున్నారు. పాఠాలు అర్థమయ్యేలా పునరావృతం చేస్తున్నారు. తల్లిదండ్రులకు కౌన్సింగి ఇస్తున్నారు. విద్యా శాఖ నుంచి అధికారులు పాఠశాలల్ని సందర్శించి పర్యవేక్షిస్తుండడంతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరింత శ్రద్ధగా ప్రత్యేక తరగతుల్ని నడుపుతున్నారు. విద్యార్థులతో మాట్లాడుతున్నారు. పది గ్రేడ్ సాధించేలా పిల్లల్ని మేటీవేట్ చేస్తున్నారు. అలా పది గ్రేడ్ సాధించే ప్రభుత్వ పాఠశాలలకు ప్రోత్సహాకాలు ఇస్తామని జిల్లా మంత్రి హరీశ్‌రావు ప్రకటించడంతో విద్యార్థుల్లో ఆసక్తి మరింత పెరిగింది. పిల్లలకు అల్పాహారం కూడా అందిస్తున్నారు. మార్చి 31 వరకు ఇది అమలు కానుంది. ఉపాధ్యాయులు, భాషాపండింతులు పిల్లల్ని చదివించడం, నేర్పడంలో పోటీపడి పనిచేస్తున్నారు. రోజూ పరీక్ష నిర్వహిస్తూ తక్కువ మార్కులు వచ్చిన వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. కరోనా వల్ల రెండేళ్ల పాటు పిల్లలు చదువుల్లో వెనకబడ్డారు. ఆన్‌లైన్ క్లాసుల వల్ల బేసిక్స్‌పై పట్టు కోల్పోయారు. అందుకే పదో తరగతిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

ర్యాంకుల మెరుగుదలకు కుస్తీ

గతేడాది కంటే మెరుగైన ర్యాంకులో జిల్లాను ఉంచాలనే పట్టుదలతో సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లా విద్యా శాఖలు పోటీ పడుతున్నాయి. డీఈఓలు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, సంక్షేమ హాస్టల్స్ అధికారులు, గురుకుల, మోడల్ స్కుల్స్ ప్రిన్సిపాల్స్ పదో తరగతి ఫలితాలు వంద శాతం సాధించడం కోసం ప్రణాళికా బద్దంగా పనిచేస్తున్నారు. మెదక్ జిల్లాలో ఈ సారి 10699 మంది విద్యార్థులు పది వార్షిక పరీక్షలు రాయనున్నారు. రాష్ట్రంలో మెదక్ జిల్లా 11వ ర్యాంకులో ఉంది. ఈ సారి మంచి ఫలితాలు సాధించి ప్రథమ స్థానంలో నిలవాలని పోటీపడుతున్నామని డీఈఓ రమేష్‌కుమార్ పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లాలో 21381 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. సంగారెడ్డి జిల్లా గతేడాది మూడో స్థానంలో ఉంది. ఈ సారి ప్రథమ స్థానంలో నిలవాలని జిల్లా విద్యా శాఖ కృషి చేస్తుందని డీఈఓ నాంపల్లి రాజేశ్ తెలిపారు. సిద్దిపేట జిల్లాలో 14186 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. గతేడాది మాదిరిలే సిద్దిపేట జిల్లా రాష్ట్రంలో మళ్లీ ప్రథమ స్థానాన్ని సాధించేందుకు ప్రయత్నిస్తున్నారు. మంత్రి హరీశ్‌రావు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవడం, ప్రోత్సహాకాలు ప్రకటి ంచడంతో ఈ సారి కూఆ సిద్దిపేట జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు సిద్దంగా ఉన్నామని డీఈఓ శ్రీనివాసరెడ్డి అన్నారు.

ప్రథమ స్థానంలో నిలుపుతాం



పదో తరగతి ఫలితాల్లో ఈ సారి కూడా సిద్దిపేట జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలుపుతాం. ఆ దిశగా విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, హెచ్ఎంలు, ప్రిన్సిపల్స్, సోషల్‌వెల్ఫేర్ అధికారులు పట్టుపట్టి పనిచేస్తున్నారు. మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక దృష్టి పెట్టారు. నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. విద్యా శాఖ కూడా ప్రత్యేక కార్యాచరణను పటిష్టంగా అమలు చేస్తుంది. అల్పాహారం పెట్టడం ఉపయోగపడుతుంది. ప్రత్యేక తరగతులు, కౌన్సిలింగ్ చేయడం వల్ల వెనుకబడిన విద్యార్థులు కూడా మెరుగయ్యారు.

– శ్రీనివాసరెడ్డి, సిద్దిపేట డీఈఓ

ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) బస్సుయాత్ర

- మతవిద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ
- సామాన్యులపై భారం మోపుతున్న కేంద్రం
- 13న ఆదిలాబాద్‌లో ప్రారంభమైన 17న సిద్దిపేటకు యాత్ర
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య



నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

కేంద్రంలోని బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనపై ఈ నెల 13 నుంచి ప్రారంభించనున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. శనివారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం ప్రమాదపుటంచుల్లోకి చేరుకుందన్నారు. మోడీ ప్రభుత్వం ధరలు విపరీతంగా పెంచి శతకోటీశ్వరులకు రాయితీలు ఇస్తూ పేదలపై భారం మోపిందని విమర్శించారు. మోడీ పాలనలో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. మహిళలపై, దళితులపై, వెనుకబడిన తరగతులపై దాడులు పెరిగాయన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండదండగా నిలవాల్సిన ప్రభుత్వం బడా బాబులకు సేవ చేయడంలో నిమగ్నమైందని విమర్శించారు. వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ పథకానికి సంక్షేమ పథకాలకు పూర్తిగా నిధుల కోత విధించారన్నారు. విద్య, వైద్య రంగాన్ని ప్రైవేటీకరణ చేయడంతో జనం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మతాన్ని పావుగా వాడుకుంటూ బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య మతవిద్వేషాలను రెచ్చగొడుతోందన్నారు. మత విద్వేషాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల మధ్య సమానత్వాన్ని, సామరస్యాన్ని నెలకొల్పడానికి, సంక్షేమ పథకాలను కాపాడుకోవడానికి, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి, లౌకిక విలువల కోసమే బస్సుయాత్ర చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర కమిటీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో 12 జిల్లాల నుంచి బస్సుయాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ నెల 13న ఆదిలాబాద్‌లో ప్రారంభమయ్యే బస్సు యాత్రకు తనతో పాటు ఆరుగురు రాష్ట్ర కమిటీ సభ్యులు నాయకత్వం వహించనున్నారని తెలిపారు. మూడు కమిటీలుగా విడిపోయి 12 జిల్లాల నుంచి బస్సుయాత్ర కొనసాగి హైదరాబాద్‌కు ఈనెల 29న చేరుకొని ముగింపు సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు కేంద్ర పోలిట్‌బ్యూరో కమిటీ సభ్యులు ప్రకాష్‌కారత్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. 17న సిద్దిపేటకు చేరుకోనున్న యాత్రకు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా సానుభూతిపరులు పార్టీ సభ్యులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు రవికుమార్, దాసరి ప్రశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రుణాలు



నవతెలంగాణ రాయపోల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మైనార్టీలను ఆర్థికంగా ఎదగడం కోసం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా మైనార్టీ కార్పొరేషన్ ద్వారా వ్యక్తిగత రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని ఎంపీడీవో మున్నయ్య అన్నారు. శనివారం రాయపోల్ ఎంపీడీవో కార్యాలయంలో మైనారిటీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తుదారులు లబ్దిదారుల ఎంపిక కోసం రాయపోల్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫీల్డ్ ఆఫీసర్ ఆర్య నాయర్ లతో కలిసి ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనారిటీ యువతకు ఉపాధి కల్పించడం కోసం ప్రభుత్వం రుణాలను అందజేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. రాయపోల్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధి గ్రామాలలో 1 యూనిట్ కు గాను 45 మంది దరఖాస్తు చేసుకోగా వారికి ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగిందన్నారు. వారి వ్యక్తిగత ఒరిజినల్ పత్రాలను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మీనారాయణ, సీనియర్ అసిస్టెంట్ ముత్తాలీఫ్, బ్యాంకు సిబ్బంది రమేష్ పాల్గొన్నారు.

రేపటి ధర్నాను జయప్రదం చేయండి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీలో పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాకు పట్టణ పరిసరప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ పిలుపునిచ్చారు. జేఏసీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో పెంచిన ఇంటి పన్నులు రద్దు చేస్తూ - పాత పద్ధతిలోనే కొనసాగించాలని జేఏసీ ఆధ్వర్యంలో రేపు చేర్యాల మున్సిపాలిటీ ఎదుట జరిగే మహాధర్నాకు వ్యాపార వర్గాలు, పట్టణ పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరుతూ శనివారం గాంధీ సెంటర్ నుండి సినిమా థియేటర్ వరకూ జేఏసీ, అఖిలపక్ష నాయకులు విస్తృతంగా ప్రచారం చేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జేఏసీ కో చైర్మన్ పూర్8 ఆగం రెడ్డి, మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగ రావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరయ్య, ఇంటి పన్ను బాధితుల సంఘం అధ్యక్షులు బద్దిపడగ నరసింహారెడ్డి, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, బీఎస్పీ చేర్యాల మండల అధ్యక్షులు బుట్టి బిక్షపతి, చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి ఉప్పల నాగరాజు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి, బండకింది అరుణ్ కుమార్, ఎండి.ఖాజా, బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులను అర్ధరాత్రి అక్రమ అరెస్టు చేస్తారా



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

గౌరవెల్లి భూ నిర్వాసితులైన గుడాటిపల్లి గ్రామస్తులను అర్ధరాత్రి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడంపై, భూ నిర్వాసితులకు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు హుస్నాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో శనివారం ధర్నా, రస్తారోకో చేపట్టారు. నిర్వాసితుల పట్ల ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలని నినాదాలు చేశారు. నిర్వాసితులపై పోలీసుల దాడులు చేయడంపై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిహారం చెల్లిస్తున్నామంటూనే నిర్వాసితులపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. భూములు కోల్పోయిన ప్రతి నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిరసన చేపట్టిన కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. కేడం లింగమూర్తి, మండల అధ్యక్షుడు బంక చందు, జంగాపల్లి ఐలయ్య, వెన్న రాజు, మ్యాక రమేష్, రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

8న హైస్కూల్ గ్రౌండ్ మైదానంలో మహిళా దినోత్సవ వేడుకలు

కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రపంచ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించేందుకు పగడ్బందీ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ అధికారులను ఆదేశించారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 8న రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి హరీశ్ రావు ఆదేశాల మేరకు సిద్దిపేట పట్టణంలోని బాలుర హైస్కూల్ గ్రౌండ్‌లో 3 వేల మంది వివిధ రంగాలకు చెందిన మహిళలతో ప్రపంచ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా అధికార యంత్రాంగం ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు. ఇందులో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ ఇతర అధికారులు కార్యక్రమాన్ని నిర్వహించనున్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయన్నారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్టేజ్, సౌండ్ సిస్టమ్, షామియానా, త్రాగునీరు, మహిళా స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్ సభా ఏర్పాటు, డిఆర్డిఓ, పిడి మెప్మా గుర్తించిన మహిళా ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితర మహిళలలు హాజరయ్యాలా చూడాలన్నారు. అనంతరం అక్కడే చేనేత మరియు జోలి శాఖ వారు ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శన మరియు కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్, ప్రజాప్రతినిధులు వస్త్రాలు చాలాబాగున్నాయని మహిళా దినోత్సవం వరకు స్టాల్లు కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీ దేవారెడ్డి, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం, డిఆర్డిఓ గోపాల్ రావు, డిపిఓ దేవికదేవి, సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ సంపత్, మంత్రి ఓఎస్డి బాలరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-రాయపోల్

కుటుంబ కలహాలతో వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం శనివారం చోటు చేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన చెట్టే నర్సింలు(40) వ్యవసాయ కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. అతనికి మండలంలోని రామ్ సాగర్ గ్రామానికి చెందిన పద్మతో 16 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు అరవింద్(16) అనూష (14) సంతానం. గత తొమ్మిది నెలల క్రితం కాపురం విషయంలో ఇద్దరికీ గొడవలు కావడంతో భార్య పద్మ తన ఇద్దరు పిల్లలతో సహా తల్లిగారి ఊరు రామ్‌సార్‌కు వెళ్ళింది. అప్పటి నుండి తిరిగి రాలేదు. భార్య కాపురానికి రావడంలేదని తరచు బాధపడుతుండేవాడు. శనివారం మధ్యాహ్నం మృతుడి తల్లి మల్లమ్మ పెన్షన్ డబ్బులు తెచ్చుకోవడానికి గ్రామ పంచాయతీ కార్యానికి వెళ్ళింది. ఆమె తిరిగి ఇంటికి వచ్చేసరికి నర్సింలు ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులకు సమాచారం అందించడంతో మృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి తల్లి మల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు..

టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చిన్న శంకరంపేట

చిన్న శంకరంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ఎన్నికల్లో టీఎస్‌సీపీఎస్‌ఈయూ మెదక్ జిల్లా అధ్యక్షులుగా బి ఎల్లం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా చరణ్ సింగ్, కోశాధికారిగా యంచంద్రం, జిల్లా ఉపాధ్యక్షురాలుగా జి.సునీత, జిల్లా ఉపాధ్యక్షులుగా డి.సత్యనారాయణ, జిల్లా కార్యదర్శిగా ఎఈఓ శ్రీనివాస్, వాణి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా దేవయ్య, ఎలక్షన్స్ అధికారిగా మల్లికార్జున్ వ్యవహరించారు. రాష్ట్ర సహా అధ్యక్షులు కర్రొల్ల దేవయ్య, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మల్లికార్జున్ మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకువచ్చి 1,70,000 ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేసి పదవి విరమణ పొందిన కోడూరి చంద్రయ్య కు పెన్షన్ 650 రావడం లేదని తెలిపారు. ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పద్ధతిని పాటిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి పాత పెన్షన్ ను అమలుకు ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా టీఎస్ సీపీ ఎస్ ఈ యు నాయకులు శ్రీకాంత్, రాజ్ కుమార్, రియాజ్, నాగరాజు, వాణి, రమ పాల్గొన్నారు.



సెంట్ విన్సెంట్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ జగదేవపూర్

మండలంలోని అలిరాజుపేట గ్రామంలోని సెంట్ విన్సెంట్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని, మోడల్ స్కూల్ హాస్టల్‌లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఈఓకు శనివారం వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రెడీమేడ్ అరవింద్ మాట్లాడుతూ అలిరాజుపేట గ్రామంలో ఉన్న సెయింట్ విన్సెంట్ స్కూల్ నిర్మాణ పనుల్లో ఉన్నా కూడా విద్యార్థులకు బోధనలు చేస్తున్నారు, స్కూల్ ప్రాంగణంలో మొత్తం సిమెంటు, ఇసుక, ఇనుప పనిముట్లు ఉండడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకొని ఇబ్బందులకు గురవుతున్న విద్యార్థులకు ఉపశమనం కలిగించాలన్నారు. హాస్టల్లో ఫ్యాన్లు, బల్బులు పూర్తి మొత్తంలో ఏర్పాటు చేయాలన్నారు. చుట్టూ కాంపౌండ్ వాల్ లేని కారణంగా క్రిమి కీటకాలు, ఎలుకలు, పాములు వచ్చి విద్యార్థులను భయాందోళనకు గురి చేస్తున్నాయన్నారు. వెంటనేహాస్టల్ పరిధిలో కాంపౌండ్ వాల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్ తదితరులు ఉన్నారు.


అధికారుల తప్పిదంతో అందని కల్యాణలక్ష్మి



నవతెలంగాణ-కోహెడ

అధికారుల తప్పిదంతో కల్యాణలక్ష్మి చెక్కు అందడం లేదని బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన బర్ల కనకవ్వ కనుకయ్యల కూతురు బర్ల మానస వివాహం అనంతరం కళ్యాణలక్ష్మి చెక్కు మంజూరైనప్పటికి పేరు తప్పుగా నమోదైందని చెక్కును తిరిగి సరిచేయాలంటూ తీసుకున్న రెవెన్యూ అధికారులు ఇప్పటికి 4 నెలలు గడుస్తున్న చెక్కు అందించడంలో అలసత్వం వహిస్తున్నారని మండిపడ్డారు. పలుమార్లు కార్యాలయం చుట్టు తిరిగిన పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. నిత్యం కేంద్ర ప్రభుత్వాన్ని నిందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి సమస్యలపై స్పందించడం లేదని ఆరోపించారు. ఇప్పటికైన అధికారులు స్పందించి బాధితురాలికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
ఆదివారం 05 మార్చి 2023



చింతాప్రభాకర్‌కు ఆర్.కృష్ణయ్య పరామర్శ



నవతెలంగాణ-సదాశివపేట

అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇటీవలే స్వగృహానికి చేరుకున్న రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మెన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్‌ను రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. చింతా ప్రభాకర్ మచ్చలేని నాయకుడుగా ఎదిగాడని కొనియాడారు. ఆయన సేవలు నియోజకవర్గ ప్రజలకు ఇంకా చాలా అవసరమని.. ఆయన పూర్తిగా కోలుకొని త్వరలోనే ప్రజల మధ్యలోకి వస్తాడని ధీమా వ్యక్తం చేశారు.పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు, బీసీ సంఘం జిల్లా పెద్దలు బీరయ్యయాదవ్. సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ రైల్వే స్టేషన్‌ను పరిశీలించిన డీఆర్ఎం



నవతెలంగాణ-జహీరాబాద్

అమృత్ భారత్ పథకం కింద జహీరాబాద్ రైల్వేస్టేషన్‌లో మార్పులు చేయనున్న నేపథ్యంలో సికింద్రాబాద్ డివిజన్ డీఆర్ఎం అరుణ్ కుమార్ గుప్తా జహీరాబాద్ రైల్వే స్టేషన్‌ను శనివారం సందర్శించారు. కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ రైల్వే స్టేషన్లలో బీదర్ నుండి కల్బుర్గి (గుల్బర్గా-2) రైల్వే సర్వీసును బీదర్ ఎంపీ కేంద్ర మంత్రి భాగవంత్ ఖుబ చేతులమీదుగా వారు పచ్చ జెండా ఊపి రైలును ప్రారంభించారు. అనంతరం సికింద్రాబాద్‌కు తిరిగి వెళ్తున్న క్రమంలో జహీరాబాద్ రైల్వే స్టేషన్‌ను అరుణ్ కుమార్ పరిశీలించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భారతదేశం అంతటా 1,275 రైల్వే స్టేషన్లు ఎంపిక చేశారు. తెలంగాణలో ఈ పథకంలో 39 రైల్వే స్టేషన్లను ఎంపిక కాగా అందులో జహీరాబాద్ రైల్వే స్టేషన్ ఒకటి. కాగా రైల్వే పరిసర ప్రాంతాల్లో, ప్లాట్ ఫార్మ్ పార్కింగ్, ప్రయాణికుల రెస్ట్ రోమ్స్ వంటి మరెన్నో వసతులు గురించి రైల్వే అధికారులతో కలిసి అరుణ్ కుమార్ గుప్తా పరిశీలించారు. అధికారులకు సలహాలు సూచనలు చేశారు.



నవంబర్ నెల వేతనాలు వచ్చేలా చూడండి

నవతెలంగాణ-జహీరాబాద్

నవంబర్ నెల జీతాలు వచ్చేటట్టు చూడాలని జహీరాబాద్ మున్సిపల్ కార్మికులు శనివారం రాష్ట్ర ఆర్థిక మరియు ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును హైదరాబాద్‌లో కలిశారు. కొన్ని సాంకేతిక కారణాలతో నవంబర్ మాసానికి సంబంధించిన తమ వేతనాలు ఆగిపోయాయని.. వాటిని త్వరగా విడుదల చేయాలని మంత్రికి విన్నవించినట్టు ఉద్యోగులు శ్రీనివాస్ గుప్తా తదితరులు తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి.. వేతనాలు విడుదల చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు నామ రవి కిరణ్, ఉద్యోగులు శ్రీధర్, పెంటయ్య, ఉమేష్, అంబదాస్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.



మండలి డిప్యూటీ చైర్మెన్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల ఎస్ఎంఆర్ యువసేన నాయకులు శనివారం పటాన్‌చెరు మండలం ముత్తంగి టోల్గేట్ వద్ద శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్ ను కలిసి ఘనంగా సన్మానించారు. శాసన మండలి డిప్యూటీ చైర్మెన్‌గా ఎన్నిక కావడం పట్ల ముదిరాజ్ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు సుంకరబోయిన మహేష్ మల్లేష్, నారబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్

వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జహీరాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జె శ్రీనివాస్ శాస్త్రి నూతన గృహ ప్రవేశ వేడుకలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, టీవీ సీసీ నాయకులు వై.నరోత్తం, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, సామాజిక కార్యకర్త ఢిల్లీ వసంత్ పాల్గొన్నారు. వారితోపాటు మాజీ మున్సిపల్ చైర్మెన్లు సుభాష్, ముత్యాల చందు, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, నాయకులు వైద్యనాథ్, ఇజ్రాయేల్ బాబీ, వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ మహబూబ్ అలీ, రాష్ట్ర కమిటీ సభ్యులుసన్నీబాబు, పండరి తదితరులు పాల్గొన్నారు.



కోహీర్ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నవతెలంగాణ

మండల కేంద్రమైన కోహిర్ పట్టణంలో రూ.11 కోట్ల 50 లక్షలతో నూతనంగా నిర్మించిన 50 పడకల ప్రభుత్వ ఆస్పత్రిని మంత్రి ప్రారంభించనున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే మాణిక్‌రావు శనివారం ఆస్పత్రిని సందర్శించారు. మంత్రి పర్యటనకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని ఆస్పత్రి సిబ్బందికి మరియు అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తన హయాంలో నియోజకవర్గం ఇంత గొప్పగా అభివృద్ధి చెందడానికి సహకరించిన మంత్రి హరీశ్‌రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్ బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నర్సింలు యాదవ్, పిచర్యగడి పీఏసీఎస్ చైర్మెన్ స్రవంతి అరవింద్ రెడ్డి, సర్పంచ్‌లు జవీద్, రాజశేఖర్, జహీరాబాద్ పట్టణాధ్యక్షులు సయ్యద్ మోహిఉద్దిన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వ్యక్తిని హతమార్చిన మైనర్



నవతెలంగాణ-హత్నూర

పర్మిట్ రూంలో మద్యం సేవిస్తుండగా గొడవ జరగడతో.. ఓ వ్యక్తిని మైనర్ హతమార్చాడు. ఈ ఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి జరిగింది. ఘటనా స్థలాన్ని జిన్నారం సిఐ వేణు కుమార్, ఎస్సై లక్ష్మారెడ్డి, క్లూస్ టీం బృందం పరిశీలించారు. కాగా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హత్నూర మండలం కొన్యాల గ్రామానికి చెందిన మంగలి ఆమదయ్య (60), అదే గ్రామానికి చెందిన ఓ మైనర్ దౌల్తాబాద్ పట్టణంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ వైన్స్ పరిధిలో ఏర్పాటుచేసిన పర్మిట్ రూంలో శుక్రవారం అర్ధరాత్రి వరకు మద్యం సేవించారు. అయితే మద్యం సేవిస్తుండగా ఆమదయ్య మైనర్ మధ్య మాటామాటా పెరిగి గొడవ జరిగింది. ఈ క్రమంలో కోపోద్రిక్తుడై మద్యం మత్తులో బీరు బాటిల్‌తో మంగలి ఆమదయ్య గొంతుపై ఒక్కసారిగా దాడి చేశాడు. అంతేకాకుండా కాలుతో తొక్కి హత్య చేశాడు. ఈ ఘటన మొత్తం సీసీ కెమెరాలో రికార్డు అయినట్టు పోలీసులు తెలిపారు. మృతుడి పెద్ద కుమారుడు మంగలి మల్లేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై లక్ష్మారెడ్డి తెలిపారు.

'రాజ్యాంగ హక్కుల పరిరక్షణ' కోసం నేడు సమావేశం

నవతెలంగాణ-నారాయణఖేడ్

'భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ' కోసం ఖేడ్‌లోని స్థానిక అంబేద్కర్ భవన్‌లో నేడు(ఆదివారం) ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించనున్నట్టు అంబేద్కర్ భవన్ ఇన్‌ఛార్జి భీమసేన తెలిపారు. ఉదయం 11 గంటలకు ఈ సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. ఖేడ్ డివిజన్‌లోని ప్రజా సంఘాల నాయకులందరూ సమయానికి పాల్గొని విజయవతం చేయాలన్నారు

ముదిరాజుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-సంగారెడ్డి

ముదిరాజుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్ అన్నారు. సంగారెడ్డి మండలంలోని ఇస్మాయిల్‌ఖాన్ పేటలో ముదిరాజ్ సంఘం నూతన భవనానికి సంబంధించి శనివారం నిర్వహించిన భూమి పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా బండ ప్రకాశ్ మాట్లాడుతూ.. ముదిరాజులు తెలంగాణలో అత్యధిక సంఖ్యలో ఉన్నారన్నారు. వారందరినీ ఐకమత్యంగా ఉంచడమే సంఘం పని అన్నారు. అన్ని గ్రామీణ ప్రాంతాల్లో ముదిరాజ్ సంఘాలను ఏర్పాటు చేసుకునే విధంగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ముదిరాజులకు ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి.. వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నదన్నారు. ముదిరాజ్ సంఘాల బలోపేతానికి కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వాల్లో ముదిరాజులను పట్టించుకునే నాధుడే లేడని ఎద్దేవా చేశారు. కానీ నేడు ఏ రాష్ట్రంలో లేని విధంగా మన దగ్గర చేపల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అని అన్నారు. ముదిరాజుల సమస్యల పరిష్కారానికి ముందుండి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం, ముదిరాజ్ సంఘం నాయకులు పులిమామిడి రాజు, మంజుల వరలక్ష్మి, శేఖర్, బలరాం, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ మరియు జాతీయ మహిళా కమిషన్ ఉత్తర్వుల ప్రకారం రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ చైర్మన్ ఎస్.శశిధర్ రెడ్డి సూచనలతో జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి జే. హనుమంతరావు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సంగారెడ్డి పట్టణంలోని బాలిక జూనియర్ కళాశాలలో మహిళా చట్టాలపై శనివారం న్యాయ అవగాహనా సదస్సు నిర్వహి ంచారు. భరోసా న్యాయవాది సౌజన్య.. విద్యార్థులకు ఏది మంచి స్నేహం, ఏది చెడ్డ స్నేహమో వివరించారు. ముఖ్యఅ తిథిగా విచ్చేసిన జడ్జి హనుమంత రావు మాట్లాడుతూ.. విద్యార్థులు చాలా జాగ్రత్తగా ఉండా లని బాగా చదువుకోవాల న్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. స్నేహితుల కుటుంబ సభ్యుల్లో వారిని కూడా నిరంతరంగా పరిశీలించి వారితో మెలగాల న్నారు. మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని కోరారు. జూనియర్ కాలేజ్ బాలికల ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

చేసిన పనులకు బిల్లులిస్తేనే..
కొత్త పనులు చేపడుతాం

- సర్వసభ్య సమావేశంలో సర్పంచులు



నవతెలంగాణ-వట్‌పల్లి

గ్రామాలభివృద్ధి కోసం 2021-2022లో చేసిన పనులకు నేటికీ బిల్లులు చెల్లించలేదని.. ఇప్పుడు కొత్తగా మరికొన్ని పనులు చేపట్టాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, ఇది సరికాదని.. చేసిన పనులకు మొదట బిల్లులు చెల్లిస్తేనే.. కొత్త పనులను చేపడుతామని సర్పంచ్‌లు స్పష్టం చేశారు. అప్పులు తెచ్చి పనులు చేపట్టినా.. నేటికీ బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీపీ పత్రి కృష్ణవేణి నరసింహులు అధ్యక్షతన మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో జగదీశ్వర్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ.. ఇదివరకు చేసిన పనులకు బిల్లులు చెల్లించకుండానే.. కొత్త పనులను చేపట్టాలంటూ అధికారులు ఒత్తిడి చేయడం సరికాదని సభ దృష్టికి తీసుకువచ్చారు. పాత బిల్లులు చెల్లిస్తేనే కొత్త పనులు చేపడుతామని తెగేసి చెప్పారు. అనంతరం భూ కొలతలకు దరఖాస్తు చేసుకుని రెండేండ్లు గడుస్తున్నా.. నేటికీ సర్వే చేపట్టడం లేదని, డబ్బులు ముట్ట చెబితే మాత్రం తొందరగా సర్వే చేస్తున్నారని సర్వేయర్ దశరథ్‌పై పలువురు ధ్వజమెత్తారు. వట్పల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ఆందోల్ మండలంలోని ప్రాథమిక పాఠశాలలకు డిప్యూటేషన్ పై పంపడం ఎంతవరకు సమంజసమని ఎంఈఓ కృష్ణను పలువురు నిలదీశారు. కంటి వెలుగు సిబ్బందికి ప్రతీరోజు ఉదయం స్నాక్స్‌తో పాటు మధ్యాహ్నం భోజనం కోసం రూ.1500 ఖర్చు చేస్తుండగా.. సంబంధిత డాక్టర్ మాత్రం స్నాక్స్‌తో పాటు ఛాయ్ కూడా ఇవ్వకుండా నాసిరకంగా భోజనం పెడుతున్నారని.. రూ.700 మాత్రమే ఖర్చు చేస్తున్నారని ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నర్సింలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గౌతాపూర్‌లో అంగన్వాడీ కేంద్రం మరమ్మతులు చేపట్టాలని మూడేండ్లుగా సూచిస్తున్నా.. నిర్వాహకులు పట్టించుకోకపోవడంపై సర్పంచ్ ఖయ్యూం సూపర్వైజర్లను నిలదీశారు. ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ షంబిరెడ్డి, ఎంపీడీవో జగదీశ్వర్, ఎంపీఓ యూసుఫ్, ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రేపటి 'ఛలో లేబర్ కమిషనర్'ను జయప్రదం చేయాలి





నవతెలంగాణ-పటాన్‌చెరు, సదాశివపేట

కార్మిక హక్కుల రక్షణ కోసం, కనీస వేతనాల పెంపు కోసం, నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా, పని గంటల తగ్గింపు కోసం రేపు(సోమవారం) హైదరాబాద్ లేబర్ కమిషనర్ ఎదుట నిర్వహించ తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ నాయ కులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం పటాన్‌చెరు పారిశ్రామిక వాడలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, సదాశివపేటలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు (ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సందరభంగా వారు వేర్వేరుగా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ విధానాల మూలంగా గ్యాస్, పెట్రోల్, డీజిల్ ఇతర నిత్యవసర సరు కుల ధరలు పెద్ద ఎత్తున పెరిగాయని.. కానీ కార్మికులకు గత పదేండ్లుగా కనీస వేతనాలు సవరించిన పాపాన పోలేదని విమర్శిం చారు. కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలు ఈఎస్ఐ, పిఎఫ్, సెలవులు, బోనస్, గ్రాట్యుటీ అమలు చేయడం లేదన్నారు. ఒకవైపు శాస్త్ర సాంకేతికత పెరుగుతుంటే 12 గంటలు 14 గంటలు పని చేయించుకుంటున్నారని మండిపడ్డారు. పారిశ్రామిక ప్రాంతంలో వలస కార్మికుల సంఖ్య పెద్ద ఎత్తున పెరుగుతుందని వారికి 1979 అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం ప్రకారం హక్కులు, సౌకర్యాలు యజమాన్యాలు కల్పించడం లేదని విమర్శించారు. మరోవైపు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వర్గం అనేక పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను తొలగించి, యజమానులకు అనుకూలంగా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మికులను బానిసలుగా మార్చి వేసిందన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రేపు తలపెట్టిన నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పటాన్‌చెరులో సీఐటీయూ నాయకులు మనోహర్, గంగాధర్, విష్ణు, రామచందర్, సదాశివపేటలో మల్లేశం, సత్యనారాయణ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు రూ.60లక్షల సాయం

నవతెలంగాణ-జిన్నారం

మైలాన్ పరిశ్రమలో ఇటీవలే జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడి మృతి చెందిన ఇద్దరి కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.60 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబాలకు పరిశ్రమ ప్రతినిధులు శనివారం అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. మైలాన్ పరిశ్రమలో పనిచేస్తున్న వెస్ట్ బెంగాల్‌కు చెందిన పరితోష్ మెహతా, బీహార్‌కు చెందిన రంజిత్ కుమార్‌లు గత జనవరి 8న పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గ మధ్యంలోనే మృతి చెందారు. కాగా వారికి ఒక్కొక్కరికీ రూ.30 లక్షల చొప్పున నష్టపరిహారాన్ని ఇవ్వడానికి పరిశ్రమ యాజమాన్యం ఒప్పుకున్నది. అయితే శనివారం మృతుల కుటుంబ సభ్యులను పరిశ్రమకు పిలిపించి.. ఒక్కొక్కరికీ రూ.60 లక్షల చొప్పున చెక్కులను మైలాన్ లేబరేటరీస్ లిమిటెడ్ యాజమాన్యం జ్యోతి బసు, ఎన్ ఎంరావు, సంగారెడ్డి డిసిఎల్ రవీందర్‌రెడ్డిల సమక్షంలో అందజేశారు. ఒప్పుకున్నదానికంటే అధికంగా సాయం చేసినందుకు పరిశ్రమ యాజమాన్యానికి మృతుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలాన్ పరిశ్రమ ప్రతినిధులు నాగేశ్వరరావు, హ్యూమన్ రిలేషన్స్ రమేష్ బాబు,ఎన్ వి చలపతి బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



మంత్రి పర్యటనా ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-సంగారెడ్డి

రేపు(సోమవారం) జిల్లాలో రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పర్యటించనున్న నేపథ్యంలో.. సంగారెడ్డి కేంద్రంలో గల వివిధ కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శరత్ శనివారం పరిశీలించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మెడికల్ కళాశాల, తారా డిగ్రీ కళాశాల, ఓల్డ్ డిఆర్‌డిఎ, సమీకృత కలెక్టరేట్‌లో చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఆయా కార్యక్రమాలకు సంబంధించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. రేపటిలోగా ఏర్పాట్లన్ని పూర్తి చేయాలన్నారు. మంత్రి పర్యటన విజయవంతం అయ్యేలా అధికారులందరూ తమకు కేటాయించిన పనులను సమర్థవంతంగా చేయాలన్నారు. కలెక్టర్ వెంట ఎస్పీ రమణ కుమార్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్,ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, డీఆర్‌డిఓ శ్రీనివాస్ రావు, డీఎఫ్ఓ శ్రీధర్ రావ్, డీపీఓ సురేష్ మోహన్, ఆయా శాఖల అధికారులు, ఆర్డిఓ తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే అందుబాటులోకి 33/11 కెవి సబ్ స్టేషన్

- పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



నవతెలంగాణ-ఝరాసంగం

మండలంలోని ఎల్గోయి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఈ నేపథ్యంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు శనివారం సబ్‌స్టేషన్ పనులను పరిశీలించారు. గత రెండేండ్ల నుండి పనులు కొనసాగక నిర్మాణ దశలోనే నిలిచిపోయాయి. అయితే వారం రోజుల నుండి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో భారీ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్తు పోల్స్‌కు తీగలు బిగించడం వంటి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. త్వరలోనే ఈ పనులు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యే మాణిక్ రావు విద్యుత్ అధికారులకు ఆదేశించారు. అంతేకాకుండా త్వరలోనే మంత్రి హరీశ్‌రావు దీనిని ప్రారంభించనున్నట్టు సమాచారం. ఎమ్మెల్యే వెంట సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, సర్పంచ్ ఓం ప్రకాష్ పాటిల్, ఎంపీటీసీ విజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల మైనార్టీ అధ్యక్షులు అజీజ్, బాబీ తదితరులు ఉన్నారు.

యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

- పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- పారిశ్రామిక వాడలో ప్రారంభమైన ఇండస్ట్రియల్ క్రికెట్ టోర్నమెంట్



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత చదువు, ఉద్యోగంతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఇండస్ట్రియల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను శనివారం ఎమ్మెల్యే లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల కోసం క్రికెట్ పోటీలను ఏర్పాటు చేయడం పట్ల ఆయన నిర్వాహకులను అభినందించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ క్రీడా రంగానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంతోపాటు జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణిస్తున్న క్రీడాకారులకు సంపూర్ణ సహకారాలు అందిస్తున్నారన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో క్రీడారంగం అభివృద్ధికి కృషి చేయడంతో పాటు మూడు మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామన్నారు. ఏడాది పొడవునా వివిధ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ కుమార్, అమీన్పూర్ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, చంద్రశేఖర్, ఎండిఆర్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు పృథ్వీరాజ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

పటాన్‌చెరులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



నవతెలంగాణ-అమీన్‌పూర్

రానున్న ఎన్నికల్లో పటాన్‌చెరులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయడం ఖాయమని పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం అమీన్పూర్ మున్సిపాలిటీ బీరంగూడ కమాన్ నుంచి మండే మార్కెట్ వరకు బైక్ ర్యాలీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం అధికార బీఆర్ఎస్ నుంచి సతీష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో దాదాపు 300 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ యువతకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరుగుతుందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ నిరుద్యోగుల ఆత్మహత్యలు రైతుల కన్నీరు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా సీఎం కేసీఆర్ మోసం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా రాణి, పటాన్చెరువు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జయమ్మ, మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు లావణ్య శశిధర్, సునీత, మున్నా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మిర్జాపూర్(బి)లో అక్రమ లేఅవుట్ తొలగింపు



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మిర్జాపూర్ (బి) గ్రామ శివారులో అక్రమంగా నిర్మాణం చేపట్టిన కోట్ల విలువైన లేఔట్‌ను జిల్లా పంచాయతీ రాజ్ ఉత్తర్వుల మేరకు పోలీసుల భద్రత మధ్య అధికారులు శనివారం ధ్వంసం చేశారు. జెసిబీ సాయంతో అక్రమ లేఅవుట్‌ను పూర్తిగా తొలగించారు. కాగా ఇటీవల గ్రామ సర్పంచ్ నిర్మలా జగన్నాథ్ రెడ్డి

గ్రామ శివారులోని సర్వే నెంబర్ 8 /ఏ లో గల 4.12 ఎకరాల వ్యవసాయ భూమిలో కొందరు అక్రమార్కులు గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా అక్రమంగా లేఅవుట్‌ను నిర్మించారని సర్పంచ్ నిర్మలా జగన్నాథ్‌రెడ్డి ఇటీవలే జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. పరిశీలించిన జిల్లా ఉన్నతాధికారులు.. నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ వారు స్పందించకపోవడంతో హదన్నూర్ పోలీసుల భద్రత పర్యవేక్షణలో గ్రామపంచాయతీ, మండల పంచాయతీ అధికారులు శనివారం లేఔట్‌ను తొలగించారు. అనుమతి లేకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తే ధ్వంసం చేయక తప్పదని మండల ఎంపీఓ సురేష్ పేర్కొన్నారు. ఈ తొలగింపు కార్యక్రమంలో సర్పంచ్ నిర్మలా జగన్నాథ్‌రెడ్డి, పంచాయతి కార్యదర్శి గాయత్రి, నాగభూషణం, పోలీసులు గ్రామస్తులు ఉన్నారు.



మైత్రి కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని మైత్రి కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ బీఆర్ఎస్ సీనియర్ నేత, 17వ వార్డు కౌన్సిలర్ చంద్రారెడ్డి, రెండో వార్డు కౌన్సిలర్ వారాల గోపాలమ్మ వెంకటయ్య ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత మూడేం డ్ల నుంచి పన్నులు కడుతున్నామని ఇంతవరకు ఇక్కడ పారిశుద్ధ్యం, వీధిలైట్లు వేయలేదన్నారు. ఈ విషయమై శాసనసభ్యులు మహిపాల్ రెడ్డికి విన్నవించడంతో కమీషనర్‌కి వినతిపత్రం అందజేయాలని సూచించారన్నారు. అధికారులు వెంటనే స్పందించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మమత, నీత, స్వాతి, జయ జ్యోతి,జయశ్రీ, ఎం సత్యనారాయణ, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీగా చిన్నకేశవరెడ్డిని గెలిపించండి

నవతెలంగాణ-మునిపల్లి

త్వరలో జరిగే హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టియు అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని పీఆర్టీయూ మండలాధ్యక్షులు చంద్రమౌళి కోరారు. మండలంలోని మునిపల్లి, గోపులారం, ఆదర్శ పాఠశాల, ఖమ్మంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చెన్నకేశవరెడ్డికి మద్దతుగా శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పిఆర్టియు సంఘం చేపట్టిన చర్యలను కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మునిపల్లి మండల ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్, సంఘం ప్రతినిధులు సుజావుద్దీన్, రాజేశ్వర్, సత్యనారాయణ రమేష్, రాజు రాథోడ్, సునీల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



చత్రపతి విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ- చేగుంట

హిందూ మతస్తులపై ఇతర మతస్తులు దాడి చేయకుండా చిన్నతనం నుంచి పోరాటం సాగించిన మారాఠ యోధుడు చత్రపతి శివాజీ అని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు పేర్కొన్నారు . చేగుంట మండలం చిటోజీ పల్లి గ్రామంలో చత్రపతి విగ్రహ ప్రతిష్ట కోసం శనివారం స్థానిక సర్పంచ్ ప్రవళిక బిక్షపతితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు మాట్లాడుతూ మరాఠా యోధుడు చత్రపతి శివాజీ పోరాట స్ఫూర్తి భారతదేశానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రవళిక బిక్షపతి, దుబ్బాక బిజెపి కో కన్వీనర్ గోవింద్ కృష్ణ, బాలచందర్, పాండు, గ్రామ బిజెపి నాయకులు గ్రామస్తులు. బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,

ఎంపీపీ జ్యోతిపై అనర్హత వేటును ఎత్తివేయాలి



గిరిజన సంఘం నాయకుల డిమాండ్

నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ ఎంపీపీ జ్యోతిపై అనర్హత వేటును వెంటనే ఎత్తివేయాలని నర్సాపూర్ మండలానికి చెందిన గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు శనివారం నర్సాపూర్ పట్టణంలోని చిల్డ్రన్ పార్కులో వారు విలేకరులతో మాట్లాడారు .ఎన్నికల సమయంలో ఎంపీపీ జ్యోతి తప్పుడు ధృవపత్రాలు పెట్టి గెలిచారని ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఒత్తిడి వల్లే అధికారులు ఎంపీపీ జ్యోతిని సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. గిరిజన మహిళ అయినందువల్లే ఎంపీపీ జ్యోతిని అగ్రవర్ణానికి చెందిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి అధికారుల చేత సస్పెండ్ చేయించారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే మదన్ రెడ్డి పునరాలోచించి ఎంపీపీ జ్యోతిపై అనర్హత వేటును ఎత్తివేయాలని, లేకుంటే వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే మదన్ రెడ్డికి టిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు సురేష్ నాయక్, నరేష్ జాదవ్ ,దేవి సింగ్, సాలి, సుజాత పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ పేలి చెలరేగిన మంటలు, తప్పిన ప్రమాదం

ఊపిరి పీల్చుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామ సమీపంలో ఉన్న ,ట్రైబల్ వెల్ఫేర్ గిరిజన బాలికల పాఠశాలలో శనివారం ఉదయం గ్యాస్ సిలిండర్ పేలి మంటలు చెలరేగాయి. దీంతో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పాఠశాలలో ఉదయం సిబ్బంది వంటలు వండుతున్న క్రమంలో గ్యాస్ సిలిండర్ పేలి మంటలు చెలరేగాయి. దీంతో మంటలను ఆర్పేందుకు సిబ్బంది ఉపాధ్యాయులు ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే ఫైర్ ఇంజన్ అక్కడకు చేరుకుని మంటలను ఆర్పి వేశారు. ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలి భారీ శబ్దం రావడంతో విద్యార్థులు భయాందోళన చెందారు. ఈ సంఘటనలో వంటలు వండే సిబ్బందికి, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రావిణ్యం పొందాలి

రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ మహిపాల్‌రెడ్డి



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

విద్యార్థులు చదువతో పాటు అన్ని రంగాల్లో మంచి ప్రావిణ్యం సాధించి పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలని రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్, గ్రామ సర్పంచ్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి సూచించారు. శనివారం మనోహరాబాద్ మండల కేంద్రంలోని జడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాలలో విద్యార్థులు సైన్స్ ఫేర్‌ను జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మండల విద్యాధికారి యాదగిరితో కలిసి సైన్స్ ఫేర్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైన్స్ ఫేర్‌లో బాగంగా 120 రకాల ఆవిష్కరణలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు చేపట్టిన పరికరాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు వెంకటస్వామి, సైన్స్ ఉపాధ్యాయురాలు శ్రీదేవి, సుశ్యనీత, భాగ్యలక్ష్మితో పాటు ఇతర ఉపాధ్యాయులుపాల్గొన్నారు. సైన్స్ ఫేర్‌లో మంచి ప్రతిభను కనబరిచిన కీర్తన 9వ తరగతి, మణికంఠ 10వ తరలగతి, మధుగురుదాస్ 8వ తరగతి, అరవింద్ 7వ తరగతి, ధనుష్ 6వ తరగతిలు బహుమతులను పొందారు. రంగోలిలో అనూష. పిరియాడిక్ టేబుల్ గీసి ప్రత్యేక బహుమతిని పొందారు.

గురుకులాల్లో 5వ తరగతికి దరఖాస్తు చేసుకోవాలి



నవతెలంగాణ-చేగుంట

రాష్ట్రంలోని గిరిజన సాంకేతిక వెనుకబడిన జనరల్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో చేరెందుకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు గిరిజన గురుకుల విద్యాలయ సంస్థ రీజినల్ కోఆర్డినేటర్ టి.సంపత్ కుమార్ తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఫిబ్రవరి 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మెదక్, కామారెడ్డి ,నిజామాబాద్, రీజినల్‌లో ఖాళీలు ఉన్నాయని, ఉమ్మడిగా నిర్వహించే ఈ పరీక్షను ఏప్రిల్ నెల 23వ తేదీన ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తారన్నారు. ఈ విద్యా సంవత్సరంలో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలు సంబంధిత వెబ్సైటు ద్వారా తెలుసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇంటింటికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు



నవతెలంగాణ-మెదక్ టౌన్

ఇంటికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపు మేరకు శనివారం మెదక్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏకే గంగాధర్ రావు ఆధ్వర్యంలో నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో క్షేత్ర స్థాయిలో ఇంటింటికి తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యాచరణపై చర్చించారు. కోఆర్డినేటర్ ఏకే గంగాధర్ రావు మాట్లాడుతూ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని అన్ని గ్రామాలలో విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మెదక్ పట్టణంలోని 5 వ వార్డు లో పాదయాత్రగా ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు అఫ్జల్, కరీం, షాహిద్, లక్ష్మన్ యాదవ్, దమ్ము యాదగిరి, ప్రభాకర్, నర్సింలు, దుర్గాప్రసాద్, వేంకటేశం, పెంటయ్య, విష్ణుమూర్తి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాజాత



నవతెలంగాణ- కొల్చారం

ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో శనివారం తెలంగాణ సాంస్కృతిక సాధన ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సాధన కళాకారుడు కనకయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై పాటల రూపంలో కళాజాత నిర్వహించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాధవి శ్రీశైలం, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు, విశ్వపతి, సిద్ధప్ప, శివుడు, కళాకారులు సిద్ధులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అల్లాదుర్గం సిఐ జార్జ్



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అల్లాదుర్గం సిఐ జార్జ్ అన్నారు. శనివారం ఉదయం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మాక్త లక్ష్మాపూర్ గ్రామంలో పోలీసులు కమ్యూనిటీ కనెక్టివిటీ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులు ఏవైనా మెసేజ్లు పంపి ఓటీపీలు అడిగితే చెప్పవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ వాహనాలకు సంబంధించిన ధ్రువ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు బాలరాజు సత్యనారాయణ ప్రవీణ్ లింగం, పోలీసులు పాల్గొన్నారు.

మల్లన్న సాగర్ పిల్ల కాల్వ మాకొద్దు

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన జద్చెరువు తండా రైతులు



నవతెలంగాణ-నిజాంపేట

తమ గ్రామం నుంచి మల్లన్న సాగర్ కాలువ వద్దంటూ మండల పరిధిలోని జడ్ చెర్వు తండా రైతులు శనివారం తహసీల్దార్ కార్యాలయం చేరుకొని డిప్యూటీ తహసీల్దార్ గంగా ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఈ కాలువల ద్వారా దాదాపుగా 40 మంది కుటుంబాలు తమ భూములను కోల్పోయారని మరల మా తండా నుంచి కాల్వ తవ్వకం పనుల కోసం అధికారులు భూ సేకరణ చేపట్టడం మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నన్నారు. సాధారణంగానే బచ్చు రాజు పల్లి చెరువు నుంచి జద్చరువు ఆ తర్వాత నిజాంపేట గడి మ్ చెరువు నుంచి పోతిరెడ్డిపేట చెరువుకు సాగునీటి పారుదల ఉన్నందున అధికారులు పునరాలోచన చేసి కాల్వ పనులను ఆపివేసి రైతులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో రమావత్ వినోద్, నరేందర్. పూల్యా రైతులు తదితరులుపాల్గొన్నారు.

పాలకులు మారినా విధానాలు మారలేదు

- **సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్**



నవతెలంగాణ-మెదక్ టౌన్

కేంద్రంలో, రాష్ట్రంలో పాలకులు మారినా వారు అవలంబించే విధానాలు మాత్రం మరలేదని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ అన్నారు. సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీ ఏప్రిల్ 5న ఢిల్లీలో నిర్వహిస్తున్న ర్యాలీ జయప్రదం చేసేందుకై జిల్లా కేంద్రంలో ఉన్న కెవల్ కిషన్ భవనంలో శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు రైతులకు, కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. సంపద మొత్తం ఆధాని, అంబానీలకు కట్టబెడుతూ సామాన్య ప్రజలను నడ్డివిరుస్తుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను తుంగలో తొక్కి పరిశ్రమ యజమానులకు అనుకూలంగా 4 లేబర్ కోర్డ్ లు తెచ్చారని గుర్తుచేశారు. కరోనా కష్ట కాలం నుంచి ప్రజలకు ఉపాధి లేక బతకడమే గగణంగా మారిందన్నారు. ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ప్రాంతం పేరుతో, కులం పేరుతో, మతం పేరుతో దాడులు చేయిస్తూ పబ్బం గడుపుతుందని ఆయన తెలిపారు. ఇటువంటి అనేక ప్రజా సమస్యలపై నిర్వహించే ఛలో ఢిల్లీని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం, సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ, ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, ప్రజా సంఘాల నాయకులు గీత, నర్సింలు, పోచయ్య, లింగం, బాబు, సితక్క, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు, కార్మిక చట్టాలను అమలు చేయాలి

- కనీస వేతనం రూ: 26 వేలు నిర్ణయించాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి





నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోళ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ఎంప్లాయ్మెంట్‌లో భాగంగా కనీస వేతనాలను సవరించి అమలు చేయాలని సీఐటీయూ మెదక్ జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నెల మార్చి 6న చలో లేబర్ కమిషనర్ మహాధర్నాను జయప్రదం చేయాలని సంబంధించిన పోస్టర్లను పాలాట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న స్పేర్ పిట్ పరిశ్రమలో పర్మనెంట్ కార్మికులతో శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో పనిచేస్తున్న కార్మికులకు గత 15 సంవత్సరాలుగా కనీస వేతనాలు సవరించబడలేదని ఆయన అన్నారు. ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న సుమారు కోటి మందికి పైగా ఉన్న కార్మికుల జీతభత్యాలు పెంచకపోవడం వల్ల కోట్లాది రూపాయలు నష్టపోయారన్నారు. కార్మికుల శ్రమను యజమాన్యాలు దోచుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన ధరలకు అనుగుణంగా చట్టబద్ధంగా ప్రభుత్వం వేతనాలు సవరించాలని, కానీ 2014 లో కొత్త రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా టీఆర్ఎస్ ప్రభుత్వం వేతనాలు సవరించకుండా అన్యాయం చేస్తుందని వారు అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని 12 గంటలకు చేస్తూ చట్టం చేస్తుందని ఆయన అన్నారు. వారానికి ఐదు రోజుల పని దినం ఉండాలని డిమాండ్ చేశారు. కావున మెదక్ జిల్లా లో పరిశ్రమలలో ఇతర సంస్థలలో పనిచేస్తున్న కార్మికులందరూ మార్చి 6 లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద మహాధర్నాను చేపట్టాలని నిర్ణయించామని. ఈ ధర్నాలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.శీను, నరసింహులు, పెంటయ్య, నాగరాజు, రాజయ్య, శంభూ ప్రసాద్, మలేష్, ప్రశాంత్, భారతి పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

గత మూడు నెలలుగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు లేకపోవడంతో కుటుంబాలు గడవక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వెంటనే కార్మికుల పెండింగ్ వేతనాలను చెల్లించాలని సిబిటియు మెదక్ జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు శనివారం రోజు మనోహరబాద్ మండలంలోని కాలకల్ గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న మూడు నెలల వేత నాలు చెల్లించాలని గ్రామ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు నెలలు నుంచి వేతనాలు లేకుండా గ్రామపంచాయతీ కార్మికులు, సిబ్బంది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించేలా చూడాలని లేని పక్షంలో 10వ తేదీ తర్వాత తదుపరి కార్యాచరణ చేపడతామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో స్వామి వీరేష్ చిలకమ్మ రాములు అంజయ్య లక్ష్మి హనుమంతు రాజు నాగమయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ







నవతెలంగాణ-మర్కుక్ : మండల పరిధిలోని మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు వారి అనుభవాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు కృష్ణమూర్తి, రాణి, ఉపాధ్యాయులు పద్మారెడ్డి, విద్యాదర్ రెడ్డి, లావణ్య, వందన, నరహరి ప్రసాద్, రమణరావు, రమకాంత్ రావు, సిద్దయ్య, వెంకటేశ్వరు, రజిని, విద్యార్థులు తదితరులున్నారు.

నవతెలంగాణ-చేగుంట: విద్యార్థులే ఉపాధ్యాయులై సబ్జెక్టుల వారిగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. చేగుంట పట్టణ కేంద్రం రైల్వే స్టేషన్ రోడ్లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం శనివారం ప్రధానోపాధ్యాయులు రమేష్ పర్యవేక్షణలో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయ లుగా ఎస్.సాయి వర్ధన్, కలెక్టర్‌గా ఎం ప్రసాద్, అడిషనల్ కలెక్టర్‌గా ఆర్ వెంకట్రావు, డీఈఓగా బి.సంపత్ కుమార్, డిప్యూటీ ఈవోగా బి స్వామి, ఎంఈఓగా ఏ. ప్రేమ్, సీఆర్పీగా సిహెచ్ కృష్ణమూర్తి, ఉపాధ్యాయులుగా మాధురి, తహరీమ్, ద్వారక, మైథిలి, కళ్యాణి, భాను ప్రసాద్, వినయ్, రామ్ చరణ్, రాకేష్, పవన్, మధు, అభిరామ్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు వెంకటేష్, రాజేశ్వర్, సుధాకర్ రెడ్డి, రఘుపతి, ఈశ్వరయ్య, మాధవి, లలితా, రాధా, శారదా, శృతి పర్యవేక్షించారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- ఎమ్మెల్యే మదన్ రెడ్డి. మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



నవతెలంగాణ-నర్సాపూర్

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డిలు అన్నారు. శుక్రవారం రాత్రి నర్సాపూర్ పట్టణంలోని డాన్ బాస్కో పాఠశాల డైరెక్టర్ నర్సిరెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతరెడ్డిలతోపాటు నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డిలు మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులను సరైన మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయుల తర్వాత తల్లిదండ్రులదేనన్నారు. నర్సాపూర్ మారుమూల ప్రాంతం అయినందున ఈ ప్రాంతంలో ఎక్కువ శాతం మంది నిరుపేదలే ఉంటారని, అందువల్ల విద్యార్థులకు ఫీజులలో రాయితీ కల్పించాలన్నారు. అనంతరం పాఠశాల చైర్మన్ నర్సిరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల ద్వారా విద్యార్థులకు మంచి విద్యను అందిస్తున్నామని గుర్తు చేశారు తమ పాఠశాల ద్వారా ఎవరైనా తల్లిదండ్రులు లేని పిల్లలు ఉన్నట్లయితే వారికి ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఉచిత విద్యను అందిస్తామన్నారు దీంతో ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళ కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్‌లు నర్సిరెడ్డిని అభినందించారు. పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు చేసిన డ్యాన్సులు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో డాన్ బాస్కో స్కూల్ చైర్మన్ నర్సిరెడ్డి, కరస్పాండెంట్ యశ్వంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ మేఘన, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

జిల్లా కలెక్టర్ రాజర్షిషా



నవతెలంగాణ-మెదక్ రూరల్

విద్యార్థులు మానసిక ఒత్తిడులు, ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్ష వ్రాయాలని, విజయం తధ్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం స్థానిక టి.యెన్.జి.ఓస్ భవన్‌లో వసతి గృహాలలో 10వ తరగతి చదువుచున్న 150 మంది ఎస్సి విద్యార్థులకు నిర్వహించిన ప్రేరణ తరగతి కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్నాయని భయపడరాదని, చదువుపై దృష్టి పెట్టి చక్కటి ప్రణాళికతో ఇష్టంతో చదివాలని సూచించారు. వివిధ సబ్జెక్టు లలో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే మెళకువలు నేర్పించడంతో పాటు, పరీక్ష పేపర్ ఏ విధంగా ఉంటుందో తెలియజేస్తారని, అభ్యాస దీపిక ద్వారా కూడా సన్నద్ధం కావాలని, గ్రూప్ స్టడీ చేస్తూ డిస్కషన్స్ ద్వారా అధ్యయనం చేసుకోవాలని సూచించారు. మన బంగారు భవిష్యత్తుకు పునాది పదవ తరగతి, ఇంటర్మీడియట్ లు అని, భవిష్యత్తులో ఏమి కావాలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని సంకల్ప బలంతో ఇష్టపడి చదివితే గొప్పగా రానిస్తారన్నారు. కుటుంబంలో, సమాజంలో గౌరవం పెరుగుతుందని అన్నారు. జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, సహాయ బి.సి.అభివృద్ధి అధికారి నాగరాజ్, టి.యెన్.జి.ఓ. అధ్యక్షులు నరేందర్, కార్యదర్శి రాజ్ కుమార్, హాస్టర్ వెల్ఫేర్ అధికారులు, సబ్జెక్టు ఎక్సుర్ట్స్, సైకాలజీ ఎక్స్పర్ట్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి

మండల స్పెషల్ అఫిసర్ భీమయ్య , ఎంపీడీఓ శశిప్రభ



నవతెలంగాణ-చిలిపిచేడ్ : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల స్పెషల్ అఫిసర్ భీమయ్య అన్నారు.. శనివారం నాడు ఆయన చిలిపిచేడ్ , చిట్కుల్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలను ఆకస్మిక చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని అధికారులుకు సూచించారు.10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాదించేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శశిప్రభ, ఏపీఓ శ్యామ్ కుమార్,ఏపీఎం ప్రేమలత,ప్రధానోపాధ్యాయుడు విట్టల్. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టైర్ రీసైక్లింగ్ కంపెనీ ఎత్తివేయాలి



నవతెలంగాణ-చిన్న శంకరంపేట.

టైర్ రీసైక్లింగ్ చేసే కంపెనీని ఎత్తివేయాలని మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం కామారం గ్రామస్తులు శనివారం కంపెనీ ఎదుట ఆందోళన నిర్వహించారు. కామారం గ్రామ శివారులో వెలసిన రీసైక్లింగ్ టైర్స్ కంపెనీలో టైర్లు కాల్చేటప్పుడు దుర్వాసనతో కూడుకున్న పొగ రావడంతో చుట్టుపక్క నివసిస్తున్న గ్రామ ప్రజలు తీవ్ర అస్వస్థకు గురవుతున్నామని కంపెనీ ఎదుట ఆందోళన చేపట్టారు. వెంటనే కంపెనీని మూసివేయాలని డిమాండ్ చేశారు. కంపెనీ వ్యర్ధ పదార్థాల వలన భూగర్భ జలాల్లోకి ఇంకిపోయి త్రాగే బోరు బావుల నుండి మంచినీరు కలుషితమవుతుందని పశువులు గ్రామ ప్రజలు కలుషిత మంచినీళ్ల తాగడం వలన అనేక రోగాల బారిన పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. కంపెనీకి మేము వ్యతిరేకం కాదని కంపెనీ నియమ నిబంధనలు పాటించాలని కోరారు. అధికారులు చొరవ తీసుకొని కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మల్లికార్జున స్వామి దేవాలయ భూమి పూజకు ఆహ్వానం



నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల పరిధిలోని అంతారంలో మార్చి 9వ తేదీ జరుగుతున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవాలయ భూమి పూజ మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్, బీజేపీ సీనియర్ నాయకుడు మురళి యాదవ్‌ను ఆలయ కమిటి సభ్యులు ఆహ్వానించారు. చైర్మెన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మల్లికార్జున స్వామి వారి దేవాలయ భూమి పూజ కార్యక్రమానికి రావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో నరసింహ్మాచారి, గాజుల రాజు, గాజుల దుర్గేష్, గొల్ల కొమురయ్య, గొల్ల రవీందర్ , గాజుల సునిల్ యాదవ్ అందజేశారు.

బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల పట్ల ప్రజలకు నమ్మకం లేదు

మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్



నవతెలంగాణ-నర్సాపూర్

బీఆర్ఎస్. కాంగ్రెస్ పార్టీల పట్ల ప్రజలకు రోజురోజుకు నమ్మకం లేకుండా పోతుందని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ అన్నారు. నర్సాపూర్ మండల పరిధిలోని కాగజ్ మద్దూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు వార్డు మెంబర్లు యువకులు శనివారం నర్సాపూర్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా మురళీధర్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలపై నమ్మకం లేకపోవడంతో ఆ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు నాయకులు బిజెపిలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు రమేష్ గౌడ్, కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,, నాయకులు ఎరుకల యాదగిరి, చంద్రం, బిజెపిలో చేరిన వారు వార్డు మెంబర్లు వెంకటేష్ గౌడ్ ,బాల నరసయ్య, కాగజ్ మద్దూర్ యువకులు ఉన్నారు.

బైక్ పై నుంచి పడి తల్లి మృతి



నవతెలంగాణ- చేగుంట

ట్రాక్టర్ ట్రాలీకి తగలడంతో బైక్ పైనుంచి పడి తల్లి మృతి చెందగా.. కుమారుడికి గాయాలైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మనోహరాబాద్ మండలం కూచారం గ్రామానికి చెందిన అరికెల మంజుల(43), కుమారుడు సంపత్(22) శనివారం మెదక్ బైక్ రిజిస్ట్రేషన్ కోసం వెళ్లారు. ఆర్టీఏ ఆఫీసులో పని పూర్తి చేసుకుని స్వగ్రామానికి బైక్‌పై తిరిగి వస్తున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు చేగుంట మండలం రామంతపూర్ 44 జాతీయ రహదారి సోనీ దాబా పక్కన హెచ్పీ పెట్రోల్ బంకు వద్దకు రాగానే బైక్ ముందు ట్రాక్టర్ ట్రాలీ తగలడంతో బైక్ పైనుంచి కింద పడ్డారు. వెంటనే వీరిని తూప్రాన్ ఆసుపత్రికి తరలించారు. తల్లి అరికెల మంజుల అప్పటికే మృతి చెందిందని డాక్టర్లు తెలిపారు. కుమారుడికి గాయాలయ్యాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై ప్రకాష్ గౌడ్ భర్త బిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

మండల విద్యాధికారి బుచ్చ నాయక్



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్ : పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని మండల విద్యాధికారి బుచ్చా నాయక్ అన్నారు. శనివారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని చిలపల్లి ఉన్నత ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో కొనసాగుతున్న మన ఊరు మనబడి పనులను పరిశీలించడంతోపాటు మధ్యాహ్న భోజనాన్ని సైతం పరిశీలించారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు వెంకటేశం రామచంద్ర చారి ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు పనికి తగిన వేతనం ఇవ్వాలి



ఐన్‌టీయూసి నియోజక వర్గ అధ్యక్షులు నాగరాజు

నవతెలంగాణ/తూప్రాన్‌రూరల్ (మనోహరాబాద్)

: పరిశ్రమలలో పనులు చేస్తున్న కార్మికులకు పనితకి తగిన వేతనంతో పాటు కార్మిక చట్టం ప్రకారం వేతనాలను చెల్లించాలని ఐన్‌టీయూసి గజ్వెల్ నియోజక వర్గ అధ్యక్షులు యేషం నాగరాజుయాదవ్ పేర్కొన్నారు. శనివారం రోజు మండలంలోని పారిశ్రామిక ప్రాంతం కాళ్లాకల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంధంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని కాళ్ళాకల్, ముప్పిరెడ్డిపల్లి, కూచారం, జీడిపల్లి గ్రామాల పరిధిలో అనేక పరిశ్రమలున్నట్లు తెలిపారు. పరిశ్రమలలో కార్మికులకు వేతన చట్టాలన్ని అమలు చేయక పోవడంతో కార్మికులు నష్టపోతున్నట్టు తెలిపారు. అలాగే కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను ప్రతి కార్మికునికి అందించాలని డిమాండ్ చేశారు. అలాగే కొన్ని పరిశ్రమలలో బాల కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని అలాంటి పరిశ్రమలపై కార్మిక శాఖ అధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఐఎన్‌టీయూసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని తెలిపారు. స్థానిక పారిశ్రామిక వాడలో రాత్రి సమయంలో వీధి లైట్లు లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఐలా అధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. దాంతో ఐలా ఇంచార్జ్ వారం రోజుల్లో వీధి లైట్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారని తెలిపారు. మండల ఐఎన్‌టీయూసి అధ్యక్షులు సతీష్‌చారి పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు



నవతెలంగాణ-నంగునూరు

తక్కువ పెట్టుబడితో ఆయిల్ ఫామ్ సాగు చేస్తే అధిక లాభాలు పొందొచ్చని రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి సూచించారు. శనివారం నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ సాగు చేసిన రైతులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో ఆయిల్ పామ్ సాగులో మెళకువలు యాజమాన్య పద్ధతులు, మార్కెటింగ్, ఆయిల్ పామ్ సాగు ద్వారా వచ్చే ఆదాయం తెలిపే డైరీలను అందజేశారు. ఈ సందర్భంగా కిష్టారెడ్డి మాట్లాడుతూ అక్కెనపల్లి గ్రామంలో ఇప్పటి వరకూ 55మంది రైతులు 180ఎకరాలు సాగు చేశారని, ఇంకా 40 ఎకరాల వరకు డ్రిప్ సర్వే జరిగిందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకి రైతులు ముందుకు వచ్చి అధిక లాభాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దిలీప్ నాయక్, ఆర్ఐ లింగం, గ్రామ సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం, ఆయిల్ ఫెడ్ అధికారి నితీష్ కుమార్,నాయకులు తిప్పని రాజేశ్వర్, యాదగిరి, పాతూరి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పనులు పూర్తి చేయండి



నవతెలంగాణ-చేర్యాల

మిషన్ భగీరథ పనులు పూర్తి కాకపోవడంతో గ్రామ ప్రజలు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని సర్పంచ్ కత్తుల కృష్ణవేణి, ఎంపీటీసీ గూడూరు బాలరాజు తెలిపారు. నీటి ఎద్దడిని పరిష్కరించి గ్రామ ప్రజలకు నీటిని అందించాలని కోరుతూ మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ కత్తుల కృష్ణవేణి, ఎంపీటీసీ గూడూరు బాలరాజు మండల పంచాయతీ అధికారి ఎండి మహబూబ్ అలీకి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భగీరథ పనులు పూర్తి కాకపోవడంతో నీటి కోసం గ్రామ ప్రజలు తమతో గొడవకు దిగుతున్నారని, ఇప్పటివరకు గ్రామపంచాయతీ నిధుల నుండి రూ.2 లక్షలు ఖర్చు చేశామని ఇంకా ఖర్చు చేయడానికి తమ గ్రామ పంచాయతీలో నిధులు లేవని ప్రభుత్వమే ప్రతి ఇంటికి నీటిని అందించాలని కోరారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తిచేయాలని ఆర్డబ్ల్యూఎస్ డి ఈకి తమ ఫోను ద్వారా మెసేజ్ పెడితే స్పందించడం లేదని, మండల పంచాయతీ అధికారి ద్వారా కూడా తెలియపరిస్తే డి ఈ పట్టించుకోవడంలేదని తెలిపారు. ఇప్పటికైనా డిఈ స్పందించి అసంపూర్తి పనులను వెంటనే చేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు భోజన సామగ్రి పంపిణీ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని కల్లేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు గిరిబాబు తన కూతురు జన్మదినం సందర్భంగా శనివారం విద్యార్థులకు భోజన సామగ్రి పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయుడు కుటుంబ సభ్యులు మొక్కను నాటారు. ప్రభుత్వోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయేందిరా, ప్రధానోపాధ్యాయుడు నజీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలను పరిశీలించిన డీఈఓ



నవతెలంగాణ కొండపాక

కుకునూరుపల్లి, మంగోల్ గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను శనివారం సిద్దిపేట డీఇఓ శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో చదివిపించారు. ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ప్రత్యేక తరగతుల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రామచంద్రం ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ వితరణ



నవతెలంగాణ మద్దూరు

మండలంలోని లద్నూర్ జెడ్పీహెచ్ఎస్‌కు శనివారం పూర్వ విద్యార్థులు కంప్యూటర్ అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆరే లక్ష్మి నరసయ్య మాట్లాడుతూ 1985-86 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం కంప్యూటర్ ను అందజేసినట్లు ఆయన తెలిపారు పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థుల కోసం పూర్వ విద్యార్థులు ఈలాంటి సహాయాలు చేయడం అభినందనీయమని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ - సిద్దిపేట

పిఆర్సిని ప్రభుత్వం, యాజమాన్యం అమలు చేయకుండా తమను నిర్లక్ష్యానికి గురి చేస్తుందని, తమ సమస్యను పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ భద్రయ్య, కన్వీనర్ గంగాధర్, జాయింట్ సెక్రెటరీ చంద్రారెడ్డిలు అన్నారు. పవర్ జేఏసీ పిలుపులో భాగంగా సిద్దిపేట సర్కిల్ ఆఫీస్ ముందు విద్యుత్ ఉద్యోగులందరూ భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, హుస్సేన్, పండరి, బాలకిషన్, స్వామి దాసు, శ్రీధర్ రెడ్డి, కాజా, లిమేశ్ పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి



- గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవతెలంగాణ- గజ్వేల్

ప్రజా ఆరోగ్యంపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలం అమ్మదిపూర్ గ్రామానికి చెందిన టపా రాములు అనారోగ్యానికి నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు. అతని వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహా నిధి చెక్కు లక్ష రూపాయలు ఎల్ఓసిని శనివారం అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నేతలు గొలుసు శ్రీనివాస్ యాదవ్, రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి



నవతెలంగాణ - సిద్దిపేట

ఎమ్మెల్సీ ఎన్నికలలో గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పీఆర్టీయూ జిల్లా గౌరవాధ్యక్షులు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజం కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ మైనార్టీ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలను కోరుతూ ఓటర్స్ స్లిప్పులను అందజేశారు. సీరియల్ నెంబర్ 11 లో గుర్రం చెన్నకేశవరెడ్డి పేరు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట అర్బన్ మండల శాఖ అధ్యక్షులు కత్తుల బాపి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెంజరం నరసింహారెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ గన్నె రాజిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల జాబితాలో గందరగోళం

- తూతూ మంత్రంగా సర్వేలు
- జాబితాలో ఆధార్‌కార్డు లేనివారి పేర్లు
- అధికారుల చేతివాటంతోనే జాబితా తప్పుల తడక
- ఆత్మహత్యయత్నాలకు దారి తీస్తున్న వైనం



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో రెండోసారి విడుదల చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల జాబితా విడుదలతో రెండు రోజులుగా మున్సిపల్ కార్యాలయం వద్ద గందరగోళం నెలకొంది. అధికారుల చేతివాటంతో జాబితా తడకగా వచ్చిందని, జాబితా చూసిన లబ్దిదారులు ఆత్మహత్య దారి తీసే ప్రమాదం ఉంది. శుక్రవారం మహిళ ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నం చేసింది. సకాలంలో కుటుంబ సభ్యులు తెలియడంతో ప్రాణాలతో బయటపడింది. ఫిబ్రవరి 1న మొదటి విడత డబుల్ బెడ్ రూమ్ జాబితా విడుదల చేసి ఫిబ్రవరి 10 వరకు అభిప్రాయాల కోసం సమయము ఇచ్చింది. ఇందులో సైతం చాలా మందికి ఇండ్లు ఉన్నవారికి ఇల్లు వచ్చాయని ఆరోపణలు రావడంతో మళ్లీ సర్వే ప్రారంభించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో వివిధ శాఖలో పనిచేస్తున్న అధికారులతో రెండు రోజుల్లో సర్వే చేసి మార్చి 3 నా శుక్రవారం సాయంత్రం రెండో జాబితా విడుదల చేయడంతో మొదటి జాబితా కన్నా రెండో జాబితా ఇల్లు ఉన్నవారికి ఎక్కువమందికి వచ్చాయని దిగులుబడ్డ మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి హరీష్ రావు గజ్వేల్ పర్యటనలో ఉండగా మహతి ఆడిటోరియం వరకు వచ్చిన లబ్దిదారులు మంత్రి వారిని కలవకుండానే వెళ్ళిపోయారు. అదే మా ఎమ్మెల్యే అయితే మా సమస్యలు వినేవారని మహిళలు కన్నీరు పెట్టారు. అక్కడే ఉన్న తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి దరఖాస్తులు తీసుకొని మహిళలను శాంతింప చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 156 బ్లాక్ లతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టారు. జి ప్లస్ వన్ పద్ధతిలో ఈ బ్లాక్ లో 1250 వరకు డబుల్ బెడ్ రూమ్ గదులు ఉన్నాయి. మొత్తం 3,612 మంది దరఖాస్తు చేసుకోగా గత రెండు మూడు సంవత్సరాలుగా సర్వేల పేరుతో ప్రభుత్వం కాలం గడిపింది. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో గజ్వేల్ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్‌లో పంపిణీ చేయాలని మంత్రి హరీష్ రావు ఆదేశించడంతో జిల్లా కలెక్టర్ లబ్దిదారుల ఎంపిక చేపట్టేందుకు మొదటగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో వివిధ శాఖ అధికారులతో క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే చేపట్టారు. దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి క్రుప్తంగా సమాచారం సేకరించారు. కానీ జాబితాలో విడుదల మాత్రం వారి పేరు లేకపోవడం వల్ల సర్వే చేసే అధికారులపై లబ్దిదారులకు అనేక అనుమానాలు ఉన్నాయి. రెండోసారి జిల్లా కలెక్టర్ ఇటీవల మళ్లీ రిసర్వే చేయించారు. ఈ సర్వే తూతూ మంత్రంగానే జరిగిందని వచ్చామా ఫోటోలు తీసుకున్నావా అన్నట్టుగా జరిగిందని లబ్దిదారులు తెలుపుతున్నారు. ఆధార్ కార్డు లేని వారు కూడా ఇండ్లు వచ్చాయని సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. దీన్ని బట్టి సర్వే అధికారులు ఏ స్థాయిలో లబ్ధిదారుల వద్దకు వెళ్లి ఏమి సమాచారం సేకరించారో తెలియదు. ఇంటికి వచ్చి అద్దెకు ఉన్న ఇంటి వద్ద ఫొటోలు తీసుకొని వెళ్ళిపోయినట్లు లబ్దిదారులు చెప్తున్నారు. దీని వెనుక చేతివాటం ఉండవచ్చని లబ్దిదారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. 20 వార్డుల్లో రెండు రోజుల్లోనే సర్వే పూర్తి చేయించారు. శుక్రవారం విడుదల చేసిన చేసిన 1389 డబుల్ బెడ్ రూమ్ జాబితాలో చాలామందికి చోటి దక్కలేదు. అంతేకాకుండా గజ్వేల్ పట్టణంలో వివిధ రోడ్ల విస్తరణలో ఇల్లు కోల్పోయిన కొందరికి అందించారు. మిగతా వారికి ఇస్తామని ఇంకా ఇవ్వలేకపోయారు. డ్రా పద్ధతిలో డబుల్ బెడ్ రూమ్ జాబితాను పంపిణీ చేస్తామని అధికారులు చెబుతున్నప్పటికీ ఇందులో నిరుపేదలకు దక్కే అవకాశం రాదని లబ్ధిదారులు చెబుతున్నారు. మరోసారి అధికారులు రీ సర్వే చేసి నిరుపేదలను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని స్థానిక మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకీర్, మిగతా 18 మంది కౌన్సిల్ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు తమకు ఎలాంటి అధికారాలు ఇవ్వడం లేదని స్థానిక కౌన్సిల్ సభ్యులు మండిపడుతున్నారు. దీంతో నిరుపేదలకు గుర్తించలేకపోతున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో జోక్యం చేసుకొని నిరుపేదలకు ఇల్లు దక్కేలా చూడాలని కోరుతున్నారు.

జాబితాను పరిశీలించి చర్యలు తీసుకోండి

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల జాబితాను పరిశీలించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. శనివారం మంత్రి హరీష్ రావును హైదరాబాదులో తన నివాసంలో తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్ కలిశారు. శుక్రవారం విడుదల చేసిన జాబితా పై చర్చించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు ఫోన్ ద్వారా మంత్రి ఆదేశాలు జారీ చేశారు. డ్రా పద్ధతిని వాయిదా వేయాలని కలెక్టర్కు ఆదేశించారు. పూర్తిస్థాయిలో లబ్ధిదారులను గుర్తించిన తర్వాతనే ఎంపిక ప్రక్రియ ప్రారంభించాలని మంత్రి తెలిపారు.



పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి

- ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-చేర్యాల

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజులు డిమాండ్ చేశారు. పెంచిన వంట గ్యాస్ ధరను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న దివాలాకోరు, దగాకోరు ఆర్థిక విధానాల కారణంగా,ప్రతి పది రోజులకు ఒకసారి గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ సామాన్య మానవుడు జీవించలేని పరిస్థితికి తీసుక వచ్చారన్నారు. అధికారంలో ఉన్న బీజేపీ పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ, దేశ సంపద మొత్తాన్ని వారికే దారదత్తం చేస్తుందని విమర్శించారు. దేశ సంపద మొత్తాన్ని లూటి చేస్తూ పేద ప్రజలు కడుపునిండా తిండి తినే పరిస్థితి లేక అర్థాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పెంచుతున్న డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరల ప్రభావం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు కూడా విపరీతంగా పెరిగాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించకపోతే ప్రజలే తగిన బుద్ధి చెపుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండకింది అరుణ్, మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్, దర్శనం రమేష్, రేపాక కుమార్,నాగపురి



కనకయ్య,పార్టీ సీనియర్ నాయకులు పోలోజు శ్రీహరి, పట్టణ శాఖ కార్యదర్శులు ఇప్పకాయల శోభ, రాళ్లబండి భాస్కర్, ఎస్డీ.అజ్గర్, మేర్గోజు రామచంద్రం, ఎస్ఎఫ్ ఐ చేర్యాల డివిజన్ అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి, బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రత్యేక పోర్టల్

- మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు, లేఅవుట్లు, ఖాళీ స్థలాలు, చెరువు, శిఖం స్థలాల ఆక్రమణపై ఫిర్యాదు స్వీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ పాస్ ఎంఫోర్మెంట్ పేరుతో ప్రత్యేక పోర్టల్ తీసుకువచ్చిందని మున్సిపల్ కమిషనర్ జీ. రాజేంద్ర కుమార్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ ఆన్లైన్‌లో నేరుగా పైన తెలిపిన వాటిపై ఫిర్యాదులు చేయవచ్చని, దీనిపై ఇప్పటికే పురపాలక సంఘ పట్టణ ప్రణాళిక విభాగం వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలో ఎన్ఫోర్స్మెంట్ వారికి కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

పోర్టల్ పని చేసే విధానం

పోర్టల్‌ను రాష్ట్ర పురపాలక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర పట్టణ ప్రణాళిక విభాగం డైరెక్టర్ కార్యాలయం పర్యవేక్షిస్తుందని తెలిపారు. వెబ్సైట్ లో ఫిర్యాదు వివరాలు నిర్మాణ ఫొటోలు, సమాచారం వివరంగా అప్లోడ్ చేయాలని తెలిపారు. దీనిని జిల్లా కలెక్టర్, కమిషనర్ తో పాటు ఎన్ఫోర్స్మెంట్ లో ఉండే పోలీస్, రెవెన్యూ రహదారులు, భవనాల శాఖ, అగ్నిమాపక శాఖ వారు పరిశీలిస్తారన్నారు. విరుద్ధంగా భవనాలు నిర్మించి ఉంటే అనధికారికంగా లే-అవుట్ చేస్తే కూడా తొలగించే అధికారం ఎన్ఫోర్స్మెంట్ కు ఉంటుందన్నారు. దీనికి పురపాలక పట్టణ ప్రణాళిక విభాగం సహాయం తీసుకుంటారన్నారు.



ఆయిల్‌ఫామ్ సాగుతో లాభాలు బాగు

- జిల్లా వ్యవసాయాదికారి శివప్రసాద్

నవతెలంగాణ-మర్కుక్

ఆయిల్ పామ్ పంట ఆయిల్ పామ్ చట్టం-1993 ద్వారా ఆల్ రైతుల ప్రయోజనాల పరిరక్షణ కల్పిస్తున్నామని జిల్లా వ్యవసాయాదికారి శివప్రసాద్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన జైపాల్ రెడ్డి రైతు నూతనంగా సాగు చేసిన ఆయిల్ పామ్ తోటను ఆయన, మండల వ్యవసాయ అధికారి టి. నాగేందర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ గెలలు కొనుగోలులో దళారి వ్యవస్థ లేదని, నేరుగా ప్రభుత్వ రంగ సంస్థ, రైతులు పండించిన ఆయిల్ ఫామ్ గెలలను కొనుగోలు చేస్తుందన్నారు. మార్కెట్ వ్యవస్థ ఆయిల్ పామ్ రైతులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో అమ్మిన జిల్లాలకు నగదు చెల్లింపులు జరుగుతాయన్నారు. మన రాష్ట్రానికి సుమారు 3.66 లక్షల టన్నుల పాము ఆయిల్ అవసరం కాగా ప్రస్తుతం 39,346 టన్నులు మాత్రమే ఉత్పత్తి జరుగుతుందన్నారు. ఈ కొరతను అధిగమించడానికి 2.5 లక్షల ఎకరాల ఆయిల్ ఫామ్ సాగుల్ చేయవలసి ఉన్నదని తెలియజేశారు. ప్రస్తుతం మర్కుక్ మండలంలో 76 మంది రైతులు 480 ఎకరాలలో ఈ ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రజినీకాంత్ , విష్ణు వర్ధన్, రైతులున్నారు.



సేవారత్న జాతీయ అవార్డుకు పరంధాములు ఎంపిక



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన చుంచు పరంధాములును జాతీయ అవార్డుకు ఎంపిక చేసినట్లు బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ శనివారం తెలిపారు. హైదరాబాద్ జాతీయ కార్యాలయంలో జరిగిన అవార్డు ఎంపిక సమావేశంలో పరందాములుకు ఎంపిక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరంధాములు మానవత సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. గ్రామంలోని యువకులకు మహిళలకు చైతన్యం కలిగించే అనేక కార్యక్రమాలు సంస్థ ద్వారా పరంధాములు చేపట్టడం అభినందనీయమన్నారు. ఇలా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. అతని సేవా గుణాన్ని గుర్తించి అవార్డుకు ఎంపిక చేశామన్నారు. మార్చి 12న తిరుపతిలో జరిగే దక్షిణ భారత బహుజన రచయితల సదస్సులో ఈ అవార్డు బహూకరిస్తామని తెలిపారు. కాగా తనను అవార్డుకి ఎంపిక చేసిన జాతీయ అధ్యక్షులు రాధాకృష్ణకు, రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎం. గౌతమ్‌కు, స్టేట్ కమిటీ మెంబర్ ముక్కెర సంపత్ కుమార్‌లకు పరంధాములు కృతజ్ఞతలు తెలిపారు.

ఓ మగువా నీకు వందనం

- నారిశక్తి 2023 అవార్డుల పంపిణీ

నవతెలంగాణ - సిద్దిపేట

శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశిష్టమైన సేవలు అందిస్తున్న 40 మంది మహిళలకు మహిళా దినోత్సవం సందర్భంగా ఓ మగువా నీకు వందనం..నారి శక్తి 2023 అవార్డులను శుక్రవారం రాత్రి విపంచి కళానిలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ కొండం కవిత సంపత్ రెడ్డిలు మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాలలో ముందు ఉంటున్నారని అన్నారు. తాము అనుకున్న లక్ష్యానికి అనుగుణంగా కృషి చేస్తే అనుకున్నది సాధిస్తామని అన్నారు. లంబోదర కల్చరల్ వారు మహిళలను మహిళా దినోత్సవ సందర్భంగా ఇలా సన్మానించడం అభినందనీయమన్నారు. అంతకుముందు నాట్య రంగంలో కృషి చేస్తున్న గురువులను లంబోదర కల్చరల్ అకాడమీ చైర్మన్ అశోక్ పాదపూజ నిర్వహించి, గురుదక్షిణ ఇచ్చి, ఘనంగా సన్మానించారు. విశిష్ట సేవలు అందిస్తున్న మహిళలను అవార్డుతో పాటు, సర్టిఫికెట్ , శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లంబోదర కల్చరల్ అకాడమీ ప్రతినిధులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.



పలు పాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ కొండపాక

స్వయం పరిపాలనతో విద్యార్థులు తమ బాధ్యతలను తెలుసుకుంటారని ఎంఈఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. సిరిసనగండ్ల ప్రాథమిక పాఠశాల, లకుడారం ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు చెప్పారు. ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు పర్యవేక్షించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.

దత్తక్షేత్రంలో గురుచరిత్ర సప్తాహం ప్రారంభం



నవతెలంగాణ-నంగునూరు

అజ్ఞానమని చీకటిని పారద్రోలి జ్ఞానమని జ్యోతిని వెలిగించి సన్మార్గంలో నడిపించే వారే నిజమైన గురువు అని కల్పవృక్ష ఛ్చాయా శ్రీపాద శ్రీ వల్లభ క్షేత్రం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ కుప్పా శ్రీపాద శర్మ అన్నారు. దత్తక్షేత్రంలో శనివారం ఉదయం గురుచరిత్ర సప్తాహ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దత్త క్షేత్రంలో శనివారం ప్రారంభమైన గురు చరిత్ర సప్తాహ కార్యక్రమం ఏడు రోజులపాటు నిర్వహించనున్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గురు చరిత్ర పారాయణం, సాయంత్రం ఐదు గంటల నుండి వరకు ప్రవచనం కార్యక్రమం ఉంటుందని దత్తక్షేత్రం వ్యవస్థాపకులు కుప్ప శ్రీపాద శర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం దత్తక్షేత్రంలో పుణ్యావాచనం, తులసీ బృందావనంలో కొలువైన శ్రీకృష్ణుడికి విశేష అర్చన, దత్తాత్రేయ పూజ నిర్వహించి గురుచరిత్ర పారాయణం ప్రారంభించారు. తొలి రోజు సందర్భంగా తొమ్మిది అధ్యాయాలు పారాయణం చేశారు. అనంతరం సాయంత్రం దత్తక్షేత్రంలోని కాశీ విశ్వేశ్వరుడికి ప్రదోష పూజ, అభిషేకం, అర్చనలు నిర్వహించారు. అనంతరం గురు చరిత్రలోని మొదటి తొమ్మిది అధ్యాయాలకు సంబంధించిన సారాంశాన్ని ప్రవచనం ద్వారా వివరించారు ఆ తరువాత మహా మంగళ హారతినిచ్చి భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

మంత్రి, ఎమ్మెల్యే సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధి



నవతెలంగాణ-చేర్యాల

మంత్రి హరీశ్‌రావు, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి సహకారంతో చేర్యాల మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప, కౌన్సిలర్ ఆడెపు నరేందర్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు పరిధి బీడీ కాలనీలో సుమారు రూ. 50 లక్షల వ్యయంతో 700 మీటర్ల సీ సీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం కౌన్సిలర్ నరేందర్ తో కలిసి చైర్ పర్సన్ స్వరూప ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ జీ. రాజేంద్రకుమార్, కౌన్సిలర్లు జుబేదా ఎక్బాల్, సందుల సురేష్, మార్కెట్ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు జుబేదా మహమూద్, ముస్త్యాల నాగేశ్వరరావు,రైతు సమన్వయ జిల్లా సభ్యులు అంకుగారి శ్రీధర్ రెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాలనర్సయ్య, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ కందుకూరి సిద్ధిలింగం, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ జిల్లా రాజేశం, యాట యాదగిరి,పాక పర్శరాములు, బీఆర్ఎస్ యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య,మాజీ ఉపసర్పంచ్ మంచాల కొండయ్య,పట్టణ యూత్ అధ్యకులు యాట బిక్షపతి,చింతల రవి,పచ్చిమడ్ల సాయి పాల్గొన్నారు.

విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన



నవతెలంగాణ-దుబ్బాక

సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న లోన్ యాప్ మోసాలు, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని దుబ్బాక ఎస్ఐ బత్తుల మహేందర్ సూచించారు. శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత (కేసిఆర్ స్కూల్) పాఠశాలలో ఆర్థిక అక్షరాస్యత సలహాదారు కే.దయాకర్ సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్ఐ మహేందర్ పాల్గొని మాట్లాడారు. శాస్త్రీయ నిరూపణ లేకుండా దేన్ని నమ్మవద్దని, మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేద్దామన్నారు. ప్రధానోపాధ్యాయుడు గాజుల రామచంద్రం, ఉపాధ్యాయ బృందం పద్మ, బాలకిషన్, బాలయ్య, సరస్వతి, ఉజ్వల, సంధ్యారాణి, వరలక్ష్మి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహించరాదు



నవతెలంగాణ-మద్దూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు చేపట్టిన నర్సరీ లలో మొక్కలు పెంపకంలో నిర్లక్ష్యం వహించరాదని మద్దూరు ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో నర్సరీని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నర్సరీలలో మొక్కల పెంపకంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోమ బాలమణి బాలకృష్ణ పంచాయతీ కార్యదర్శి అనిత, ఉప సర్పంచ్ చెప్పేలా రేణుక, రవి, వార్డు మెంబర్లు, బంజర్ల గట్టయ్య, యాదయ్య, కనకయ్య పాల్గొన్నారు

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి



నవతెలంగాణ కొండపాక

గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత, ప్లాస్టిక్ రహిత వినియోగం లాంటి కార్యక్రమాలను వంద శాతం అమలు చేసి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛ భారత్ మిషన్ అమలుపై పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రజా ప్రతినిధులకు మూడు రోజులపాటు జరుగుతున్న శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో హరితహారం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ చేపట్టారని తెలిపారు. హరితహారంలో మొక్కలు నాటి వాటి పరిరక్షణ బాధ్యత ప్రజల భాగస్వామ్యంతో చేపట్టాలన్నారు. అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని, తడి పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ లో సేంద్రియ ఎరువు తయారు చేయాలన్నారు. గ్రామాలన్నింటినీ పరిశుభ్రంగా తయారుచేసి మండలాన్ని జిల్లాలో ఆదర్శంగా తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాగల సుగుణ, రైతుబంధు సమితి కన్వీనర్ దుర్గయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సాయిబాబా, స్థానిక సర్పంచ్ చిట్టి మాధురి ఎంపీడీవో రామ్ రెడ్డి, శిక్షకులు చెన్నారెడ్డి, సత్యనారాయణలు పాల్గొన్నారు. శిక్షణ ఇచ్చిన ఇద్దరినీ ఈ సందర్భంగా శాలవతో సత్కరించారు.

పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కొన్యాల సాయం



నవతెలంగాణ-ములుగు

శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పేదింటి ఆడబిడ్డ జజలా భిక్షపతి మైసమ్మల కూతురు రేణుక పెళ్లికి కేబీఆర్ ఫౌండేషన్ అధినేత క్షరసాగర్ ఎంపిటిసి కొన్యాల మమత బాల్ రెడ్డి శనివారం రూ.20 వేల ఆర్థిక చేశారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్ గ్రామ ఉప సర్పంచ్ స్రవంతి కన్ కేష్ ,గజ్వేల్ నియోజవర్గం బిఆర్ఎస్ పార్టీ జాగృతి సోషల్ మీడియా ఇన్చార్జ్ కొమ్ము నవీన్ కుమార్, జజలా కృష్ణ లు ఉన్నారు.

గట్టు మౌల్లలి దర్గా గంధాల్‌లో ఎమ్మెల్యే

నవతెలంగాణ-నారాయణఖేడ్

మండలంలోని జుజాల్పూర్ శివారులో గల గట్టు మౌల్లలి దర్గా వద్ద నిర్వహిస్తున్న గంధాల్ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీ బాయి రవీందర్ నాయక్, మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్, మండల ఎంపీపీ తనయులు రమేష్ చౌహాన్, మాజీ ఎంపీటీసీ సంజీవ్, ఖేడ్ మున్సిపల్ బీఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు గౌస్ చిస్తి,నాయకులు సర్దార్, మోహన్, నిర్వాహకులు ఇంత్యాజ్, రియాజ్, సిరాజ్, బాబా, ఇలియాస్, పెద్దలు నవాబ్‌సాబ్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-జోగిపేట

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జోగిపేట మున్సిప్ కోర్టు జడ్జి జూనియర్ సివిల్ జడ్జి ధనలక్ష్మి అన్నారు. నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళలపై వివక్ష, సమానత్వం అనే అంశంపై వివరించారు. అనంతరం కేక్ కట్ చేయించారు. జడ్జి ధనలక్ష్మిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి అడవి రాజు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లలిత, మహిళా సాధికారిక విభాగము ఇంచార్జ్ ఇన్చార్జ్ ఏ అనసూర్య, ఏజీపి హరి నారాయణ వర్మ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, న్యాయవాదులు షంషీర్ బేగ్, ఇంద్రసేనారెడ్డి, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





రేవంత్ రెడ్డితో యాత్రలో కలిసి నడిచిన సురేష్ శెట్కార్

నవతెలంగాణ-నారాయణఖేడ్

హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా శనివారం డోర్నకల్‌లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డితో టీపీసీసీ ఉపాధ్యక్షులు సురేష్ శెట్కార్ కలిసి నడిచారు. ముందుగా విలేకరుల సమావేశంలో పాల్గొని.. అనంతరం యాత్రలో పాల్గొన్నారు. మాజీ ఎంపీ బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుల అరెస్ట్

నవతెలంగాణ-కోహిర్

వివాహేతర సంబంధం నేపథ్యంలో ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన కేసులో నిందితులిద్దరినీ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ భూపతి, ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. 03.09.2021న కోహిర్ గ్రామ శివారులో ఒక గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యమైంది. మృతుని జేబులో దొరికిన ఆధార్ కార్డు ప్రకారం.. అతడు వికారాబాద్ జిల్లా మార్పల్లి మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన గీర్మ నారాయణగా గుర్తించారు. నాడు మృతుని అన్న ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అయితే మృతుని భార్య గీర్మ సుజాతకు ఆటో నడిపే గంజాయి రాజుతో వివాహేతర సంబంధం ఉండేది. ఈ విషయం నారాయణకు తెల్వడంతో సుజాతను నిలదీశాడు. దీంతో నారాయణ అడ్డు తొలగించుకోవాలనే ఉద్దేశంతో సుజాతతో కలిసి గంజాయి రాజు పథకం పన్నాడు. ఈ క్రమంలోనే 8.8.2021 రోజున మద్యం తాగించి అనంతరం అతనిపై దాడి చేసి గొంతు నులిమి, బండరాయితో బాది హత్య చేశారు. ఈ విషయాన్ని నిందితుడు గంజాయి రాజు ఈనెల 2న(2.3.2023) మచ్కురి వీరన్నతో తెలిపాడు. దీంతో అదేరోజు ఈ విషయాన్ని ఎస్సై సురేష్‌కు తెలిపాడు. కాగా శనివారం రోజు నిందితుడు రాజును పోలీసులు అరెస్టు చేసి విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. దీంతో నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



వినయ బాబును ఎమ్మెల్సీగా గెలిపించాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్

సామాజిక ఉద్యమ కారుడు, సాంకేతిక విద్యా నిపుణుడు, అపార అనుభవం ఉన్న విద్యా పారంగతుడు ప్రొఫెసర్ వినయ బాబుకి మొదటి ప్రాధన్యతా ఓటు వేసి గెలిపించాలని టీపీటీఎఫ జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వినయ బాబును గెలిపిస్తే ఉపాధ్యాయ, ఉద్యోగుల గొంతుకగా మండలిలో తన వాణిని వినిపిస్తాడన్నారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాండు రంగా రెడ్డి, సీనియర్ నాయకులు బిరదార్ రవీందర్ రావు,శేరికార్ రమేష్, నాగల్‌గిద్ద అధ్యక్షులు వినయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి ఆకుల వినయ్ లు మరియు పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రతిభ చూపిన విద్యార్థులకు చేయూత

నవతెలంగాణ-నారాయణఖేడ్

స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్లుల్లో ప్రతిభ చూపిన ఖేడ్ మండలంలోని ర్యాకల్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు టాటా వాటర్ ఖేడ్ ఏజెన్సీ నిర్వాహకులు మిరియాల ప్రభాకర్ గుప్త సహకారంతో రూ.5000విలువ గల శంకరనా రాయణ, ఇంగ్లీష్-తెలుగు నిఘంటువులను శనివారం పంపిణీ చేశారు. అనంతరం దాత మిరియాల ప్రభాకర్ గుప్తను స్థానికులు, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఆచార్య ఉపాధ్యాయ బృందం, విద్యార్థులుపాల్గొన్నారు.



హరితవనం మొక్కల సంరక్షణకు కృషి

నవతెలంగాణ-నారాయణఖేడ్

మంగల్‌పేట బస్టాండ్‌లో నాటిన హరితవనం మొక్కల సంరక్షణకు మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో సిబ్బంది ప్రతీరోజు ట్యాంకర్‌తో మొక్కలకు నీరు పోస్తున్నట్టు డిపో మేనేజర్ మలేషయ్య, ఎయంటి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ సెల్ ఇంచార్జి పాండు తెలిపారు. ఈ సందర్భంగా వారు మున్సిపల్ చైర్మన్, కమిషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బందికి, ట్యాంకర్ సిబ్బంది ఆజీబాయ్‌కి, ఆర్టీసీ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్గో సిబ్బంది కిరణ్‌కుమార్, నారాయణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-నారాయణఖేడ్

సంజీవన్‌రావ్‌పేట మండల ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కలెక్టర్, డీఈవో, ఎంఈఓ, హెడ్మాస్టర్, ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వర్తించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని పాఠశాల యాజమాన్యం అభినందించింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు, పాఠశాల సిబ్బంది లక్ష్మయ్య, నందప్ప, హరిసింగ్, గోవింద్, శంకర్, శివరామ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇండ్లు పూర్తయ్యేదెన్నడూ?



నవతెలంగాణ-కొండాపూర్

పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం మండలంలో నత్తనడకన సాగుతున్నది. అధికారుల నిర్లక్ష్యంతోనో లేక కాంట్రాక్టర్ తీరుతోనో ఏండ్ల తరబడి నిర్మాణాలు అసంపూర్తిగానే ఉంటున్నాయి. కొండాపూర్ మండలంలో 220 డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే వీటి నిర్మాణాలు ఇప్పటికీ అసంపూర్తిగానే మిగిలిపోయాయి. చాలా వరకు సగంలోనే నిర్మాణాలు నిలిచిపోయాయి. మరోవైపు మండలంలోని గంగారం, అనంతసాగర్, గారకుర్తి, గిర్మాపూర్, మారేపల్లి, గొల్లపల్లి, గుంతపల్లి, మల్లేపల్లి, మల్కాపూర్, గోపులారం గ్రామాల్లో ఇండ్ల నిర్మాణం పూర్తికాకముందే.. అధికారులు లబ్దిదారుల ఎంపిక కోసం సర్వే చేపట్టారు. దీంతో నిర్మాణం పూర్తి కాకుండానే లబ్దిదారులను ఎట్లా ఎంపిక చేస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. పనులను నత్త నడకన సాగుతున్నా కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కాంట్రాక్టర్ పై, అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి.. అర్హులైన లబ్ధిదారులను అందజేయాలని కోరుతున్నారు.

పదిలో 100శాతం హాజరు ఉండాలి

నవతెలంగాణ-సదాశివపేట



పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత, ప్రాథమిక, బాలికల పాఠశాలలను మండల విద్యాధికారి అంజయ్య శనివారం ఆకస్మికంగా సందర్శించారు. అయితే పదో తరగతిలో కొంతమంది బాలికలు చాలా రోజుల నుండి హాజరు కావడం లేదని తెలిసి.. పదో తరగతిలో తప్పనిసరిగా 100శాతం విద్యార్థుల హాజరు ఉండాలని తల్లిదండ్రులతో చర్చించారు. విద్యార్థులను తప్పనిసరిగా పాఠశాలకు పంపించాలని వివరించారు. ఎవరైనా పాఠశాలకు పంపకుంటే తల్లిదండ్రులపై చర్య తీసుకుంటామన్నారు. ఉపాధ్యాయులు కూడా రోజు ఉదయం ఐదు గంటలకు విద్యార్థులకు వేకప్ కాల్ తప్పనిసరిగా చేయాలన్నారు. విద్యార్థులు ఉదయం సాయంత్రం ఒక గంట ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులు 100శాతం ఫలితాలు వచ్చే విధంగా బోధన చేయాలి. సదాశివపేట బాలిక ప్రాథమిక పాఠశాలలో సందర్శించి ఎఫ్ఎల్ఎన్ తొలి మెట్టు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ పాఠశాలలు ఎక్కువమందికి తెలుగు మాతృభాష అయినప్పటికీ.. వారు తెలుగులో వెనుకబడి ఉన్నారని, వారిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. తెలుగు విషయాన్ని అర్థమయ్యే విధంగా బోధించాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యా యులు ధనశ్రీ, చెన్నయ్య, సిఆర్పి కల్పన తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

జంగంపేటలో గడపగడపకు కాంగ్రెస్



నవతెలంగాణ-జిన్నారం

గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని మండలంలోని జగంపేట గ్రామంలో పార్టీ జిన్నారం మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గంగు రమేష్, సోలక్‌పల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డిలు కాంగ్రెస్ శ్రేణుల బృందంతో కలిసి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగంపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగా తిగుల్ల మహేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా కుమ్మరి రాంబాబులను ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా జంగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గడ్డమీద సంజీవ, సంయుక్త కార్యదర్శిగా ప్రశాంత్, కోశాధికారిగా శేఖర్ రెడ్డి, సలహాదారులుగా గోమరం వీరారెడ్డితో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ సభ్యులు రాజు గౌడ్, నాయకోటి లక్ష్మణ్, అండూర్ సత్యనారాయణ, పట్నం శ్రీనివాస్, నల్తూరు ఉప సర్పంచ్ రమేష్, పల్నాటి భాస్కర్, దిలీప్ కుమార్, దుర్గేష్, వర్ధన్, శ్రీనివాస్ గౌడ్, హిమాయత్ నగర్ మల్లేష్, వీరేందర్, హరి శంకర్, యనగండ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేర్చుకుందాం.. నేర్పిద్దాం

నవతెలగాణ-మనూర్



మండల పరిధిలోని రాయిపల్లి, రణాపూర్ గ్రామాల్లో కీర్తిశేషులు విగ్రాం రామాగౌడ్ జ్ఞాపకార్థంతో శంకరంపేట్ మాజీ ఎంపీపీ, కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్ గౌడ్ తలపెట్టిన 'నేర్చుకుందాం.. నేర్పిద్దాం' అనే నినాదంతో మొదలైన రాత్రిపూట ట్యూషన్ చెప్పించే కార్యక్రమాన్ని కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు పొట్టి ప్రవీణ్ కుమార్, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్‌లు మండల పరిధిలోని రాయిపల్లి, రణాపూర్ గ్రామాల్లో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ గ్రామంలో ప్రతీ రోజు రాత్రిపూట పిల్లలకు ట్యూషన్ చెప్పించాలని.. వేసవి కాలంలో పిల్లలు ఆరుబయట తిరగకుండా ఒకే చోట కూర్చోబెట్టి చదువు విలువ తెలుసుకోవాలనే ఆలోచనతో ఈ కార్యక్రమం తలపెట్టినట్టు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.



విద్యుద్ఘాతంతో వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ఝరాసంగం

విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు చేస్తుండగా విద్యుద్ఘాతానికి గురై ఓ వ్యక్తికి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన మండలంలోని బొరేగావ్‌లో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జీర్లపల్లి సుధాకర్ గ్రామంలో తాత్కాలికంగా ఎలక్ట్రికల్ పనులు చేస్తున్నాడు. అయితే శనివారం గ్రామంలో విద్యుత్ స్తంభాల వద్ద పనులు నిర్వహిస్తుండగా 33/11 కేవీ తీగలు తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినప్పటికీ.. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు.



కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

నవతెలంగాణ-జోగిపేట

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని రాష్ట్ర జెడ్పీటీసీల ఫోరం అధ్యక్షులు కే. రమేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అక్సనిపల్లీ తెలంగాణ మోడల్ జూనియర్, పాఠశాలలో నిర్వహించిన ఫేర్వెల్ సెలబ్రేషన్ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తు కు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రభాకర్, కాంప్లెక్స్ హెచ్ఎం సుజాత, అధ్యాపకులు పాల్గొన్నారు.



అటవీ ప్రాంతంలో చెలరేగిన మంటలు

నవతెలంగాణ-కొండపాక

కొండపాక శివారులోని గుట్టలు అటవీ ప్రాంతంలో శనివారం మధ్యాహ్నం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు చుట్టుపక్కల ప్రాంతాలకు పాకడం గమనించిన పరిసర ప్రాంతాల వారు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. లాభం లేకపోయింది. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేశారు. అగ్నిమాపక యంత్రంతో వచ్చిన సిబ్బంది అటవీ ప్రాంతంలో లేచిన మంటలను సుమారు గంట పాటు శ్రమించి ఆర్పారు. ఈ మంటలు కొండపాక జూనియర్ కళాశాల, వేద ఇంటర్నేషనల్ స్కూలు వెనుక ప్రాంతంలో చుట్టూ ముట్టడంతో సమయానికి అగ్నిమాపక సిబ్బంది రావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అగ్నిమాపక అధికారులు సికిందర్, రవి, యాదగిరి, సంపత్ , ఎం యాదగిరి లు మంటలను ఆర్పడానికి కృషి చేశారు.

నేడు ఇంటర్, డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ జూనియర్ కళాశాలలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్షను నేడు నిర్వహించనున్నట్టు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సిద్ది పేట జిల్లా సమన్వయ అధికారి బి.అశోక్ బాబు శనివారం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యా హ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా సాంఘిక సంక్షేమ- గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళా శాలలలో మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్ష మధ్యా హ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ములుగు, తొగుట, ఆల్వాల్, మిట్టపల్లి, హుస్నాబాద్, చేర్యాల సాంఘీక సంక్షేమ గుర ు కుల జూనియర్ కళాశాలలో ప్రవేశ పరీక్ష కేంద్రాలు ఉన్నాయన్నారు.

భేల్‌కి సీబీఐపీ-2022 సోలార్ ఎనర్జీలో అత్యుత్తమ అవార్డు



నవతెలంగాణ-రామచంద్రాపురం

యావత్ భారత దేశంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో అత్యుత్తమ సహాకారం అందిస్తున్న నవరత్న కంపెనీలలో ఒకటైన భీహెచ్ఈఎల్ సంస్థకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్ 2022 అవార్డు దక్కింది. ఈ సందర్భంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్ దినోత్సవం సందర్భంగా కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్‌కే సింగ్ చేతుల మీదుగా భీహెచ్ఈఎల్ సంస్థ సీఎండీ నలిన్ సింఘాల్ అవార్డు ను అందుకున్నారు. బెల్ భారీ విద్యుత్ ఉత్పత్తి పరికరాల తయారితో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో కూడా అత్యుత్తమ సహాకారం అందిస్తున్నందుకు ప్రత్యేకంగా అభినందించారు.సీఎండీ సింఘాల్ తో పాటు బీహెచ్ఈఎల్ డైరెక్టర్ ఐఎస్ అండ్ పి రేణుక పాల్గొన్నారు.

సైన్స్‌ఫెయిర్‌లో అద్భుత ప్రదర్శనలు

నవతెలంగాణ-అమీన్‌పూర్



అమీన్పూర్ మున్సిపాల్టీ పరిధిలోని బీరంగూడ సాయి హైస్కూల్లో శనివారం నిర్వహించిన సైన్స్‌ఫెయిర్‌లో విద్యార్థులు అద్భుత ప్రదర్శనలు ఇచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. మొదటగా ఈ సైన్స్ ఫెయిర్‌ను పాఠశాల చైర్మెన్ రమేష్ ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక ప్రాజెక్టులను పరిశీలించారు. విద్యార్థుల్లోని వినూత్న నైపుణ్యాలను ప్రాజెక్టుల ద్వారా తెలుసుకున్నారు. పలువురు విద్యార్థులు రూపొందించిన మల్టీపర్పస్ డ్యాం సంబంధించిన విషయాలను ప్రదర్శనలో వివరించారు. వైజ్ఞానిక రంగాల పట్ల విద్యార్థుల్లో ఉన్న కుతూహలాన్ని వెన్ను తట్టి ప్రోత్సహించేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడతాయని చైర్మెన్ రమేష్ పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో మేధస్సుకు పదును పెట్టేలా పాఠశాలలో కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఒకటో తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులు పలు స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రాజెక్టులను మల్టీపర్పస్‌గా రూపొందించి అందులోని శాస్త్రీయ విషయాల గురించి చక్కగా వివరించారు. మానవ శరీర నిర్మాణం, జీర్ణ వ్యవస్థ, అంతరిక్ష నమూనాలు, సైన్స్ ఫెయిర్‌లో వీక్షకులను అద్భుతంగా ఆకట్టుకున్నాయి. సైన్స్ ఫెయిర్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో రాంపూర్‌తాండా



నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని మారేపల్లి పంచాయతీ రాంపూర్ తాండాలో కనీస సౌకర్యాలు లేవని.. అభివృద్ధికి ఆమడ దూరంలో ఈ తాండా ఉన్నదని సీపీఐ(ఎం) నాయకులు బాబురావు ఆరోపించారు. తాండాలో గల ప్రజా సమస్యలు తెల్సుకోవడానికి సీపీఐ(ఎం) బృందం శనివారం తాండాలో పర్యటించింది. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ.. సమస్యల వలయంలో తాండా ప్రజలు జీవనం సాగిస్తున్నారన్నారు. మంచినీటి సమస్య, డ్రైనేజీ, రోడ్ల సమస్య, వీధి దీపాలు వంటి సమస్యలతో నిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యలు పరిష్కరించాలని మండల అధికారులు, స్థానిక కలెక్టర్‌కు పలుమార్లు విన్నవించినా ఫలతం లేకుండా పోయిందన్నారు. ఇక్కడ ప్రధానంగా నీటి సమస్యతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక బోరును ఏర్పాటు చేసి ప్రజల దాహాన్ని తీర్చాలని కోరారు. తాండా ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న స్థానిక సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవోలపై చర్యలు తీసుకుని.. ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలని వారు ప్రభుత్వానికి కోరారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. నవీన్, హరి ప్రసాద్, వంశీ, లాల్ సింగ్, శ్రీకాంత్, ఆర్ రాజు పాల్గొన్నారు.

శ్రద్ధగా చదివి.. మంచి ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్



ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థులు ప్రత్యేక తరగతుల్లో ప్రత్యేక శ్రద్ధతో చదివి ఉత్తమ ఫలితాలు తీసుకు రావాలని మండల విద్యాధికారి మారుతి రాథోడ్ అన్నారు. శనివారం మిర్జాపూర్ (బి) ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సర్పంచ్ నిర్మలా జగన్నాథ్ రెడ్డితో కలిసి పలు సూచనలు చేశారు. పదో తరగతి పరీక్షలు దగ్గరపడుతున్నాయని.. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఫోన్‌లు, టీవీలకు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ వహించాలన్నారు.శత శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా పట్టుదలతో ముందుకు పోవాలన్నారు. మంచి మార్కులు సాధించి.. పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు. మండల నాయకుడు మల్లేష్, ఉపాధ్యాయులు కృష్ణ కుమార్, రాజు నాయక్, విద్యార్థులు ఉన్నారు.

పంతులుకు ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని కేబీఆర్ కాలనికి చెందిన పెంబర్తి పంతులు నారాయణచారి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ విషయం ఎన్ఎంఆర్ సభ్యులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధుకు తెలియగా.. హాస్పటల్ ఖర్చుల నిమిత్తం ఎన్ ఎంఆర్ సభ్యులు ద్వారా రూ.10,000 ను పంతులుకు ఆర్థిక సాయంగా అందజేశారు. అందుకుగాను నీలంమధుకు పంతులు కృతజ్ఞతలు తెలపారు. బొల్లారం ఎన్ఎంఆర్ యు వసేన సభ్యులు గంతి శంకర్, మచ్చ శ్రీనివాస్, బాబు, కృష్ణ, శీను, నవీన్, దావూద్,రాకేష్, బాలరాజ్, ప్రవీణ్ కుమార్, రామ్ యాదవ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ పొందిన రైతులకు ధృవపత్రాల పంపిణీ



నవతెలంగాణ జహీరాబాద్

డి.డి.ఎస్- కె.వి.కె ఆధ్వర్యంలో నాబార్డ్ వారి ఆర్థిక సహకారంతో చిరు ధాన్యాల సాగు మరియు విలువ ఆధారిత పదార్థాల పై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఇందులో శిక్షణ పొందిన రైతులకు ధృవపత్రాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వి.కృష్ణ తేజ డి.డి.ఎమ్, నాబార్డ్, సంగారెడ్డి, వైద్యనాథ్ వ్యవసాయ అధికారి, నర్సింలు అగ్ని మపక సిబ్బంది పాల్గొన్నారు. ఎన్. స్నేహలత, సస్యరక్షణ శాస్త్రవేత్త ఇంచార్జ్ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని క్లుప్తంగా వివరిస్తూ మట్టి సేకరణ, భూసార పరీక్షా, జఠరల మరియు సమృద్ధి ఎరువులు, వర్మివాష్, పంచగవ్య, దశపర్ణీ కషాయాల తయారి, చిరుధాన్యాల సాగు విధానం, చిరు ధాన్యాల ఆరోగ్య ప్రయోజనాలు, విలువ జోడింపు పదార్థాల తయారీ విధానాలు, మార్కెటింగ్ సదుపాయాలు గురించి తెలిపారు. వి. కృష్ణ తేజ (డి.డి.ఎం - నాబార్డ్, సంగారెడ్డి) వారు ఈ శిక్షణ కార్యక్రమ అనుభవాలని రైతులను కోరారు అలాగే రైతులకు ఉత్పత్తి కేంద్రాలు పెట్టుకోవాడానికి ఆర్థిక సహయం చేస్తమని తెలిపారు. వైద్యనాథ్ (వ్యవసాయ అధికారి) వ్యవసాయ రంగంలో తన అనుభవాలను తెలుపుతూ మహిళ రైతులను ప్రోత్సాహించారు. శిక్షణ పొందిన మహీళలక సర్టిఫికెట్ అందజేశారు.ఈ కార్యక్రమాంలో జి.శైలేజ, ఉద్యానవన శాస్త్రవేత్త, ఎం.హేమ లత, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త, ఇ.స్వామి, భూసార పరీక్ష నిపుణుడు, ఇతర కె.వి.కె బృందం మరియు 35 మంది మహిళల రైతులు పాల్గొన్నారు.

ఇంటి బయట ఉన్న బైక్ దగ్ధం

నవతెలంగాణ-జిన్నారం

ఇంటి ముందు పార్క్ చేసి ఉంచిన బైక్ దగ్ధం అయిన ఘటన జిన్నారం మండలం అండూరు గ్రామంలో శనివారం జరిగింది. జిన్నారం ఎస్సై విజయ్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. అండూరు గ్రామానికి చెందిన పోతరాజు నర్సింలు గుండ్లమాచునూర్ కోవలంట్ పరిశ్రమలో కాంట్రాక్ట్ వర్కర్‌గా పనిచేస్తున్నాడు. అయితే ఈనెల 3న గొల్ల శ్రీనివాస్ అనే వ్యక్తి సాయంత్రం సమయంలో నర్సింలు ఇంటి బయట కూర్చుని సిగరెట్ తాగుతుండగా.. ఇంటి ముందు ఎందుకు కూర్చున్నావు అని నర్సింలు ప్రశ్నించడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. అదే రాత్రి 9 గంటలకు మరోమారు వారి మధ్య గొడవ జరగ్గా.. రావుల అంజ నేయులు అనే వ్యక్తి చూసి శ్రీనివాస్‌ను అక్కడి నుంచి పంపించేశాడు. ఈ క్రమంలో అర్ధరాత్రి 12:30 గంటలకు ఇంటి బయట ఉన్న నర్సింలు బైక్ కాలిపోయింది. కాగా తన బైక్ కాలిపోవడానికి నర్సింలు పైనే అనుమానం ఉన్నదని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



అధికారులతో ఎంపీపీ సమీక్ష





నవతెలంగాణ-పెద్ద శంకరంపేట : పెద్ద శంకరంపేట మండలం విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్‌తో పాటు మండల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పెద్ద శంకరంపేటలోని ఎంపీపీ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీతో పాటు విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై మండల సభ్యులు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారులు గ్రామాలలో సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు ఇచ్చిన వారి పనులు మాత్రమే చేస్తున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు, ఇష్టా రీతిగా గ్రూపులుగా సిబ్బంది వ్యవహరిస్తూ ప్రజలకు ఇబ్బందులను గురిచేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాలలో అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మన ఊరు మనబడి పథకం ద్వారా ఎంపికైన పాఠశాలల్లో వీలైనంత తొందరగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌లకు అధికారులకు ఎంపీపీ సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం అంగన్వాడి ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వహించడం లేదని ఎంపీపీ ఆగ్రహించారు. మార్చి చివరి తేదీ లోపు గ్రామాలలో అన్ని పనులు పూర్తి చేసుకోవాలని, బిల్లులు ప్రభుత్వ మంజూరు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ ఎంపీడీవో రఫిక్ ఉన్నీసా ఎంపిటిసిలు దత్తు స్వప్న రాజేశ్వర్ కో ఆప్షన్ సభ్యులు యదుల్.. సర్పంచులు కుంట్ల రాములు సుధాకర్ అంజిరెడ్డి అనంతరావు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సాధారణ సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మొదటగా రెవిన్యూ, పౌరసరపరాలు. పశు వద్య శాఖ అధికారులు మాట్లాడుతూ జీవాలకు ఉచిత మందులు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. విద్యుత్ అధికారులు మాట్లాడుతూ ఎక్కడ సమస్యలు ఉన్న తమకు తెలియజేయాలని, కరెంట్ రైతులు తమ పంట పొలాల కు సరిపడే విద్యుత్ యానిట్లను మాత్రమే వాడుకోవాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనిచేసే అధికారులు విధి నిర్వహణలో లోపం జరుగుతుందని, గ్రామాలలో సరిగ్గా పర్యటించడం లేదని, సర్పంచులు ఎంపీటీసీలు ఆరోపించారు. ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిరోజు కార్యాలయంలో హాజరు పట్టికల సంతకం చేసి గ్రామ ఫీల్డ్ కు కు వెళ్లాలని, ఈ వేసవికాలం సమీపిస్తున్నందున మొక్కలకు ట్యాంకర్ల ద్వారా, ఏ అవకాశాలుంటే అవకాశాలను వాడుకొని చెట్లను రక్షించాలని, కూలి డబ్బులు రాని వాళ్లకు తక్షణమే వచ్చేలా చూడాలని ఏపిఎం సంతోష్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామచంద్రం, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, చేగుంట ఇన్చార్జి ఎం పి ఓ, ఏపీఎం లక్ష్మీనరసమ్మ, ఏపీవో సంతోష్, వెటర్నరీ అధికారి రామకృష్ణ, వైద్య ఫార్మసిస్ట్ పగడయ్య, ఎంఆర్సి నరేందర్, గ్రంథాలయ అధికారి అర్చన, ఫారెస్ట్ అధికారి నాగమణి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

అటవీశాఖ అధికారులకు నెమలి అప్పగించిన సర్పంచ్




నవతెలంగాణ-మర్కుక్

ఇప్పల గూడెం గ్రామంలో రైతు చాడ బాల్ రెడ్డి పోలం వద్ద అనారోగ్యంతో నడవ లేని స్థితిలో నెమలి కనకబడటంతో అటవీశాఖ అధికారులకు అప్పజేప్పినట్లు గ్రామ సర్పంచ్ చాడ ప్రసన్న సుధాకర్ రెడ్డి తెలిపారు.శనివారం గ్రామంలో రైతు చాడ బాల్ రెడ్డి పోలం అనారోగ్యంతో కదలేని పరిస్థితిలో నెమలి దొరికింది. దీంతో రైతు గ్రామ సర్పంచ్ సర్పంచ్ చాడ ప్రసన్న సుధాకర్ రెడ్డికి సమాచారం ఇవ్వడంతో ఆయన పోలం వద్ద వెళ్ళి తన బైక్ తీసుకొచ్చి అటవీశాఖ అదికారి జ్యోతికి సమాచారమిచ్చారు.ఆమె తన సిబ్బంది ధశరథకు చెప్పగా ఆయన వెంటనే సర్పంచ్ దగ్గర వున్న నెమలిని తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా అటవీశాఖ ఆధికారి జ్యోతి మాట్లాడుతూ నెమలికి వైద్యం చేయించి గజ్వేల్ ఆర్బన్ పార్కులో రెండు, మూడు రోజులు అబ్జర్వేషన్‌లో ఉంచిన తర్వాత అడవిలోకి విడిచి పెడతామని తెలిపారు.

కూర్మ నరసింహ స్వామి దేవాలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా కృష్ణ





నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్) :

తూప్రాన్ మున్సిపల్ పరిధిలోగల అత్యంత పురాతన దేవాలయం శ్రీ కూర్మ నరసింహ స్వామి దేవాలయ ఉత్సవ కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కూర్మ నరసింహస్వామి దేవాలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా మామిండ్ల కృష్ణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా కంటాయపాలెం వేణుగోపాల్, ఉపాధ్యక్షులుగా తీగల కృష్ణ, గడ్డం రవిందర్, తిమ్మపురం నర్సింలు, అహోబిలం హరిప్రసాద్, కోశాధికారిగా శ్రీచర్ల విద్యాసాగర్, కమిటీ సభ్యులుగా కొడిప్యాక నారాయణగుప్త, రవిందర్‌గుప్త, డాక్టర్ ప్రదీప్ సింహ, పేర్ల మధుసూదన్, తాటి విఠల్, ఉప్పల రమేష్‌గుప్త, నరెందర్, గడప దేవేందర్, ఆర్ శ్రీశైలంగౌడ్, కొడిప్యాక వెంకటేశం, పోచేందర్, కార్యదర్శులుగా మంద నాగేష్, గుజ మహేష్, అనిల్, బొల్లు నాగులును ఏకగ్రీవంగా గ్రామ ప్రజల సమక్ష్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నిర్వాసితుల కుటుంబాలకు అండగా ఉంటా

ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు మామిడి మోహన్ రెడ్డి

నవతెలంగాణ-దౌల్తాబాద్



ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి పూరిగుడిసెలకు నిప్పంటుకొని దగ్ధమైన నిర్వాసితులైన రెండు కుటుంబాలకు గృహాలను నిర్మించి ఇస్తానని ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి భరోసా కల్పించారు. మండలంలోని లింగాయపల్లి తాండాలో ఇటీవల ప్రమాదవశాత్తు రెండు పూరి గుడిసెలు దగ్ధమైన విషయం తెలుసుకొని శనివారం మోహన్ రెడ్డి నిరుపేద కుటుంబాలకు ఉండడానికి నివాసాలను ఏర్పాటు చేసి ఇస్తానని హామీ ఇచ్చారు. వారికి రెండు క్వింటాళ్ల బియ్యం, సరిపడ నిత్యావసర సరుకులను అందజేస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో.మాజీ సర్పంచ్ బాబ్యా నాయకులు ఆంజనేయులు, యువజన విభాగం నాయకులు చింటు, ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి, శ్రీనివాస చారి, స్వామి, నర్సింగరావు, ప్రవీణ్, కుమార్,నర్సింలు,అర్జున్,ప్రదీప్ పాల్గొన్నారు.

విద్యార్థి దశలో పదవ తరగతే టర్నింగ్ పాయింట్



నవతెలంగాణ-వర్గల్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మండల ఎంపీపీ లత రమేష్ గౌడ్, జెడ్పిటిసి బాలమల్లు యాదవ్, ఫ్యాక్స్ ఛైర్మెన్ రామక్రిష్ణ రెడ్డి హాజరు అయ్యారు. సమావేశంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులతో వారు మాట్లాడారు. విద్యార్థి దశలో పదో తరగతే టర్నింగ్ పాయింట్ అని ఎంపిపి లత రమేష్ అన్నారు. పరీక్ష సమయం దగ్గరగా ఉన్నందున విద్యార్థులు శ్రద్ధతో చదివి మంచి ఫలితాలను తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక క్లాసులను నిర్వహించి, రోజువారీగా విద్యార్థులకు అన్ని సబ్జెక్టులపై పరీక్షలు నిర్వహించి మెరుగుపరుస్తున్నమాని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారు విద్యార్థులకు ఎలా సహకరించాలో సలహాలు, సూచనలు చేస్తున్నామన్నారు. ప్రతి ఏడుగురు విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు బాధ్యతవహిస్తూ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణను కొట్లాడి తెచ్చుకున్నాం

మాజీ టీచర్ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి



నవతెలంగాణ- చేగుంట : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలనీ, జీవో నెంబర్ 317 ను రద్దు చేయాలని మాజీ టీచర్ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి అన్నారు. చేగుంట పట్టణ కేంద్రం రైల్వే స్టేషన్ రోడ్‌లో ఉన్న, జిల్లా ఉన్నత పాఠశాల తపస్ ఆధ్వర్యంలో శనివారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీలో భాగం గా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారంలో ఎమ్మెల్సీలు విఫలము య్యారని, సరేనా ఎమ్మెల్సీ ఎన్నుకున్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని, మొదటి తారీకుకు జీతం వస్తుందని, ఏ నెల, అ నెల ప్రమోషన్ వస్తుందని అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఏబీఎన్ రెడ్డిని గెలిపించాలని వారు తెలిపారు. తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాస్ సురేష్ ,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు జిడ్డి ఎల్లం,చల్లా లక్ష్మణ్,తపస్ బాధ్యులు ప్రభాకర్, వేణు, నర్సింలు, నాగిరెడ్డి, వెంకటేశం, ఆంజనేయులు, రమేష్ రాజేశ్వర్, మాధవి, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

దేశెట్టి లింగంను పరామర్శించిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-నిజాంపేట

రామాయంపేట మాజీ పీఏసీఎస్ చైర్మెన్ దేశెట్టి లింగం తండ్రి అనారోగ్యంగా ఉండడంతో అతన్ని మండల జెడ్పిటిసి పంజ విజయ్ కుమార్ పరామర్శించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రజాక్ పల్లి సర్పంచ్ దర్గా సునీత నాగరాజు, రాంపూర్ గ్రామ సర్పంచ్ జెళ్ల రజిత లక్ష్మణ్ ,ప్రముఖ సంఘ సేవకుడు తమ్మలి రమేష్ ,నిజాంపేట్ ముదిరాజ్ సంగం మాజీ అధ్యక్షుడు జాల పోశయ్య, గర్గుల శ్రీనివాస్, బూరుగుపల్లి లక్ష్మణ్, జి.పి.స్వామి ,నస్కల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంత

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు

నవతెలంగాణ-మిరుదొడ్డి



ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంత లభిస్తుందని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ దేవాలయంలో ఘనంగా వార్షిక ఉత్సవాలు నిర్వహించారు. ఉత్సవాల్లో ఎమ్మెల్యే రఘునందన్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యే రఘునందన్ రావుకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, హిందూ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా గ్రామాల్లో ఆలయ వార్షికోత్సవాలు నిర్వహించడం హర్షనీయమన్నారు. ఆలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. భక్తి భావాన్ని అలవర్చుకోవడం వల్ల మానసిక ప్రశాంత కలుగుతుందన్నారు. ఆలయంలో జరిగిన పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం అమ్మవారికి మహిళలు ఒడిబియ్యాన్ని సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దేవరాజు, మేకల నాగరాజు, సాయికుమార్ బిక్షపతి, సంతోష్, అమర్, నిఖిల్, నవీన్, మల్లేశం పలువురు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండలంలోని బచ్చరాజ్ పల్లె సర్పంచ్ గాజులపల్లి స్వామి తల్లి మరణించినందున జెడ్పిటిసి పంజ విజయ్ కుమార్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపి ఓదార్చారు ఏ కష్టం వచ్చినా నేనున్నాను అంటూ వారికి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయనతోపాటు రజక పల్లి సర్పంచ్ సునీత నాగరాజు, గురుగుల శ్రీనివాస్, జిపి స్వామి,జాలపోచయ, బూరుగుపల్లి లక్ష్మణ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ అనిల్, యువకుడు ఇస్మాయిల్



నవతెలంగాణ-చేర్యాల : మండల పరిధిలోని చుంచనకోట గ్రామానికి చెందిన కె. ప్రశాంతి శుక్రవారం ప్రసవం కోసం జిల్లా ఏరియా ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. డాక్టర్లు శస్త్ర చికిత్స చేయగా ప్రశాంతి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. శనివారం అనుకోకుండా ప్రశాంతి బ్లడ్ లెవెల్ పడి పోవడంతో ఆమెకు అత్యవసరంగా బ్లడ్ ఎక్కించాలని కుటుంబ సభ్యులకు డాక్టర్లు తెలపడంతో విషయం తెలుసుకున్న చేర్యాల పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ అనిల్, సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన చెందిన ఇస్మాయిల్ అనే యువకుడు ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తం దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రశాంతి కుటుంబ సభ్యులు కానిస్టేబుల్ అనిల్, ఇస్మాయిల్‌కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

వైభవంగా కోటి తలంబ్రాల దీక్ష



నవ తెలంగాణ -గజ్వేల్

భద్రాచల దేవస్థానంలో జరిగే సీతారాముల కల్యాణానికి గజ్వేల్ పట్టణంలో శ్రీరామకోటి భక్త సమాజం గోటితో ఓడ్లను వొలిచి పంపే కార్యక్రమం ఓ యజ్ఞంలా నిర్వహిస్తున్నామని రామకోటి రామరాజు అన్నారు. శనివారం జరిగిన కార్యక్రమంలో నాచారం డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ కైలాస ప్రభాకర్, ప్రశాంత్, సంతోష్ పాల్గొన్నారు.

కొల్గూర్ స్వయం పరిపాలన దినోత్సవం



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ మండలం కోలుగూరు ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించి వారి అనుభవాలను తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇ. జ్యోతి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఉన్నతమైనదని, గౌరవప్రదమైనదని, రాబోయే కాలంలో విద్యార్థులు కూడా మంచి స్థాయిలో ఉండాలని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయ బృందం లక్ష్మణ శాస్త్రి, సుకన్య, లక్ష్మి, ప్రణీత రాణి, లింగం గౌడ్, హరి ప్రసాద్, నరేష్ పర్యవేక్షించారు.

చేర్యాల ప్రాంత సమస్యలపై ఒంటరి పోరాటం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల ప్రాంతంలో ఉన్న సమస్యలపై ఒంటరిగా పోరాటం నిర్వహిస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఒగ్గు రాజు తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ఎడమల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన పార్టీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఒగ్గురాజు మాట్లాడుతూ స్థానిక ప్రజా సమస్యలపై అంచలంచలుగా అనునిత్యం పోరాడుతామని, అనేక సమస్యలతో ఈ ప్రాంతం సతమతమవుతుందని తెలిపారు. ఒక్కొక్కటిగా క్షేత్రస్థాయిలో సమస్యలపై పోరాడుతామన్నారు. సమావేశంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు కూరారం బాల నరసయ్య,పట్టణ ఉపాధ్యక్షులు ఎండి ఎక్బాల్, పాము శివలింగం, మాజీ వార్డు సభ్యుడు అల్లం శ్రీనివాస్, బీర్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారం ఇవ్వండి 500 కే గ్యాస్ సిలిండర్



నవతెలంగాణ- గజ్వేల్

కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తామని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు అజ్గర్ అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేందుకు ప్రతి పేదవారికి ఐదు లక్షల రూపాయలు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, కౌలు రైతులకు పెట్టుబడి అందిస్తామన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు బలోపేతం అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో పనిచేస్తామన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందన్నారు. ఇప్పటివరకు రైతులకు రుణమాఫీ చేయాలన్నారు.

పేదింటికి వరం కల్యాణలక్ష్మి



నవ తెలంగాణ కొండపాక

పేదింటికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వరం లాంటివని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను కొండపాకలో అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదలకు అండగా నిలుస్తూ వారి అభివృద్ధి ధ్యేయంగా పథకాలు అమలు చేసి దేశంలోనే ఆదర్శంగా నిలిచాడన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ర్యాగల సుగుణ దుర్గయ్య, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు చిట్టి మాధురి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు చింతల సాయిబాబా, సర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి మహదేవగౌడ్, సర్పంచులు రమేష్, శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు యాదగిరి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్, నాయకులు సురేందర్, రాజిరెడ్డి, ఎంపీడీవో రాంరెడ్డి తహసిల్దార్ పరమేశ్వర్ ఆర్ ఐ బాలకిషన్ ఉన్నారు.

మహిళల మార్పుతోనే సంపూర్ణ అభివృద్ధి

15

నవతెలంగాణ-మర్కుక్

మహిళలను ఆకాశంలో సగం అవనిలో సగం అంటారు. అలాంటి మహిళా లోకం శక్తికి ప్రతీకగా నిర్వహించే పండుగ, మహిళలంతా సంతోషంగా జరుపుకునే వేడుక, మహిళా సాధికారత దిశగా నడిపించటం కోసం నిర్వహించే సంబరమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం. మార్చి 8వ తేదీ వస్తే మహిళలకు పండుగే. ఎందుకంటే మహిళా దినోత్సవ సంబరం వారి ముంగిట పలుకరిస్తుంది. కుటుంబ, ఆర్థిక భారాలను సైతం నేడు స్త్రీ శక్తి లాగుతోంది. ఉన్నత శిఖరాలను చేరుకుని పురుష శక్తికీ తామేమీ తీసిపోమని చాటిచెపుతోంది. మేము ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు ధీటుగా విజయాలు సాధిస్తున్నారు.

పూర్వకాలంలో స్త్రీలు వంటగదికే పరిమితమయ్యేవారు, బాల్య వివాహాలు, సతీ సహగమనం వంటి ఆచారాలతో మహిళలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. మహాత్మా జ్యోతి రావు పూలే, రాజారామ్మోహన్ రాయ్, అంబేద్కర్ మొదలగు మహానుభావులు స్త్రీ అభ్యున్నతికి పాటుపడ్డారు. ఆ మహానుభావుల స్ఫూర్తితో మహిళలు చైతన్య వంతులుగా మారి పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో వారి ప్రతిభను నిరూపించుకుంటున్నారు. స్త్రీపురుష సమానత్వం, మహిళా సాధికారికత గురించి మనలో జాగరూకత కలిగేందుకు ఇలాంటి కార్యక్రమాలు తోడ్పడతాయి. నిజానికి ప్రతి రోజూ మనం సమాజంలో స్త్రీల పట్ల వివక్షతను విడనాడి, మహిళా చైతన్యం కోసం, పురుషులతో సమానంగా స్త్రీకి అవకాశాలు కల్పించడం కోసం చర్యలు తీసుకున్నప్పుడే మహిళా దినానికి సార్థకత లభిస్తుంది.

మహిళా అభ్యున్నతి, సాధికారికతలను సాధించాలంటే పురు షుల ఆలోచనా విధానంలో పూర్తిగా మార్పులు రావడం తప్పనిసరి. పురుషుల కంటే మహిళలు తక్కువ అన్న దృష్టితో చూడడం అనేది కొన్ని సమాజాల్లో మామూలు విషయంగా మారింది. ప్రపంచ జనాభాలో మహిళలు సగ భాగం అన్న విషయాన్ని మనం మరిచిపోతున్నాం. నాటికి, నేటికి.. స్త్రీల పరిస్థితులు మారాయి. నాలుగు గోడలమధ్య వంటిల్లే స్వర్గం లా భావించే మహిళలు ఇప్పుడు జన జీవన స్రవంతిలో ఒక విశిష్టమైన శక్తిలా కలిసి పోయి అంచెలంచెలుగా ఎదుగుతున్నారు. అభినందించవలసిన విషయం. విద్యారంగంలో బాలికలదే అగ్రస్తానం. ఆనందించవలసిన విషయం, వృత్తి విద్యాకోర్సులు, ఉద్యోగాలలో, రాజకీయాలలో, స్త్రీలకూ ప్రాముఖ్యత, స్త్రీలు సమంగా, నేర్పుగా, అంకిత భావంతో పనిచేస్తారు. రాజకీయాలలో పురుషులతో సమానంగా స్త్రీలు ఉన్నప్పటికీ భర్తల ఆధిపత్యం కొనసాగుతుంది. పురుషుల అధిపత్యం తగ్గించి, మహిళలు స్వంతగా నిర్ణయాలు తీసుకునే వీలుగా చట్టాలను తీసుకురావాలని మహిళ సంఘాల సభ్యులు కోరుతున్నారు.

మహిళా చట్టాలను కఠినంగా అమలు చేయాలి



మహిళ రక్షణ కోసం ప్రభుత్వాలు ఎన్ని చట్టాలను తీసుకొచ్చినా మహిళలపై దాడులు అగడంలేదు. మహిళల చట్టాలను కఠికంగా అమలు చేయాలి. మహిళలు కూడా ఇంకా మారాలి.

- డా.శశిశ్రీ, మర్కుక్ వైద్యాధికారి

మహిళ సాధికారత కోసం ప్రభుత్వాలు కృషి చేయాలి



మహిళ సాధికారత కోసం ప్రభుత్వాలు కృషి చేయాలి. రాజకీయాలలో పురుష అధిపత్యం తగ్గించి, మహిళలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే విలుగా చట్టాలను తీసుకురావాలి.

- భాగ్యరేఖ, మర్కుక్ తహసీల్దార్

దుబ్బాకలో డీలాపడ్డ కాంగ్రెస్

- **ఫిక్సుడు ఓటు బ్యాంకు కాస్త చేజారిపోయే ప్రమాదం**
- **వరుస ఓటములతో దుబ్బాకలో కాంగ్రెస్ కనుమరుగు**

నవ తెలంగాణ-దుబ్బాక

దివంగత మాజీ మంత్రి,చెరుకు ముత్యంరెడ్డి హయాంలో దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీ బలమైన పార్టీగా గుర్తింపు పొందింది.దుబ్బాక ఉప ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఢీలాపడిపోయింది.ఇప్పటివరకు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ కున్న గుర్తింపు కాస్త ఇప్పుడు లేకుండా పోయింది.రెండో స్థానమైన దక్కించుకుంటుందనుకుంటే అనూహ్య రీతిలో మూడో స్థానానికి పడిపోయింది.గతంలో ఎన్నడు లేని విధంగా దుబ్బాక ఉప ఎన్నికల ప్రచార బరిలో రాష్ట్ర కాంగ్రెస్ నేతలను దింపారు.ఒక్కొక్కరికి ఒక్కో గ్రామం,బూత్ ల వారిగా అధిష్టానం బాధ్యతల్ని కట్టబెట్టినా ఆశించిన ఫలితం రాబట్టలేకపోయింది.ఒక్కో నేత పోటీపడి ఇక్కడే మఖాం వేసి మరీ ప్రచారం చేసినా కాంగ్రెస్ ఘోర పరాభవాన్ని చవిచూసింది.నాయకుల్లో ఐకమత్యం కొరవడడం, అభ్యర్థికి ప్రజల్లో తగిన గుర్తింపు, వాక్చాతుర్యం లేకపోవడం వంటి అంశాలు కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఓటమికి కారణాలయ్యాయి. అంతకుముందు 2018 ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి మద్దుల నాగేశ్వర్ రెడ్డి ఇలాగే ఓటమిపాలయ్యాడు.

ప్రజా సమస్యల్ని ఎత్తిచూపడంలో విఫలం

దుబ్బాక నియోజకవర్గంలో అనేక సమస్యలు నెలకొన్నాయి. ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి నియోజకవర్గంలో పర్యటించకపోవడం,వాటిని ఎత్తిచూపడంలో కాంగ్రెస్ నాయకులు పూర్తిగా విఫలమయ్యారు. స్థానిక సమస్యల పట్ల పోరాటాలు,ప్రభుత్వ వైఫల్యాల్ని ప్రశ్నించడం కోసం చేసిన ప్రయత్నాలు చాలా తక్కువే అని చెప్పుకోవచ్చు.

చేజారిన కాంగ్రెస్ ఓటు బ్యాంకు

దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఫిక్సుడు ఓటు బ్యాంకుగా 25 వేల ఓట్లు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.2020 ఉప ఎన్నికల్లో కనీసం డిపాజిట్ ను దక్కించుకోలేకపోవడంతో కాంగ్రెస్ కు ఉన్న ఓటు బ్యాంకు కాస్త చేజార్చుకున్నారు.నాయకత్వ లేమి,అభ్యర్థి వాక్చాతుర్యం,వరుస ఓటములు కాంగ్రెస్ అభ్యర్థి ఓటమికి కారణాలుగా విశ్లేషకులు అంటున్నారు.

తండ్రి ఇమేజ్ ని ఓట్లుగా రాబట్టడంలో విఫలం

కాంగ్రెస్ దుబ్బాక అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తండ్రి మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి ఇమేజ్ కారణంగా తన సొంత మండలం తొగుటలో మాత్రమే 83 ఓట్ల లీడ్ సాధించారుమిగతా ఏ మండలంలోనూ ఆధిక్యతను సాధించలేకపోయారు.దుబ్బాక నియోజకవర్గంలో మాజీ మంత్రి ముత్యంరెడ్డి తెలియని వారు లేరు. ఏ గ్రామాభివృద్ధి లోనైనా ముత్యంరెడ్డి పేరే వినిపించేది. అంతటి ముత్యంరెడ్డిని ఇమేజ్ ని ఓటు బ్యాంకుగా మలుచుకోవడంలో శ్రీనివాస్ రెడ్డి విఫలమయ్యారు.

శ్రీనివాస్ రెడ్డి తీరుపై అసంతృప్తి

ఉప ఎన్నికల్లో ఓటమిపాలైన తర్వాతైనా చెరుకు శ్రీనివాస్ రెడ్డి తన తీరును మార్చుకుంటలేరన్న భావన కార్యకర్తల్లో నెలకొంది.పార్టీ విధానాలను ప్రత్యక్షంగాను ,పరోక్షంగాను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో శ్రీనివాస్ రెడ్డి విఫలమయ్యారని పొలిటికల్ విశ్లేషకులు చెబుతున్నారు.

పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తలేరన్న అపవాదు

నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన గాంధీ కుటుంబ,ఇతర నాయకుల జయంతి,వర్ధంతిలను,సాధించిన విజయాలు,పార్టీ కార్యక్రమాలను నిర్వహించడం లేదన్న అపవాదును మూటగట్టుకున్నారు.ఎలాంటి ఆక్టివిటీస్ లేకపోవడంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఇతర పార్టీల వైపు చూస్తున్నారన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇదిలాగే కొనసాగితే రానున్న రోజుల్లో దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో కనుమరుగయ్యే అవకాశం ఉందని ఆ పార్టీ కార్యకర్తలే బాహాటంగా అంటున్నారు.వచ్చే జనరల్ ఎన్నికల్లోగానైనా దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీ తిరిగి పూర్వ వైభవాన్ని పొందుతుందా? లేక కనుమరుగైపోతుందా? అన్నది చూడాల్సిందే!.

గజ్వేల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శనివారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు 13 మంది కౌన్సిల్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల జాబితాలో పేదవారికి చోటు దక్కలేదన్నారు. మళ్లీ సర్వే చేయాలని విజ్ఞప్తి చేశారు. గత రెండు మూడు సంవత్సరాలుగా సర్వేలు చేసినా అనర్హులకే జాబితాలో ఇండ్లు దక్కినట్లు చెప్పారు. వెంటనే జాబితాను రద్దుచేసి తిరిగి రీ సర్వే చేయాలని విజ్ఞప్తి చేశారు. రెండు సంవత్సరాలపైగా ఇందిరాపార్క్ కోట మైసమ్మ రోడ్డు కిలోమీటర్ రోడ్డు పనులు పూర్తి కావడం లేదన్నారు. రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోతున్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలన్నారు. రింగ్ రోడ్డు, రైల్వే లైన్ కోసం భూములు కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలన్నారు. కౌన్సిల్ సభ్యులు రజిత గౌడ్, బాలమని శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ కిషన్ రెడ్డి, చందన రవి, గుంటక శిరీష రాజు, సహినా సమీర్, శ్యామల మల్లేశం యాదవ్, కూరాకుల శ్రీనివాస్, అత్తిలి శ్రీనివాస్, అల్వాల బాలేష్ , మర్కంటి వరలక్ష్మి కనకయ్య, రహీం ఉన్నారు.

ఎవరూ మనస్థాపానికి గురికావొద్దు



నవతెలంగాణ- గజ్వేల్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల జాబితాలో తమ పేరు లేదని ఎవరూ మనస్థాపానికి గురి కావొద్దని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో మంజుల డబుల్ బెడ్ రూమ్ జాబితాలో తన పేరు రాలేదని ఆత్మహత్యా యత్నం చేసింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇస్తారని చెప్పారు. జాబితాలో పేరు లేదని ఎవరూ ఇబ్బంది పడొద్దని మరోసారి సర్వే జరిపించి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఉన్నంత అధికారుల దృష్టికి ఇప్పటికే తీసుకుపోయామని, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంజులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వైస్ చైర్మన్ జక్కి ఉద్దీన్, కౌన్సిలర్లు రహీమ్, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి, బబ్బురి రజిత గౌడ్, నాయకులు నేతి చిన్న సంతోష్, గడియారం స్వామి చారీ, తదితరులు ఉన్నారు.

గ్యాస్ ధరలను తగ్గించాలి



నవతెలంగాణ-చేర్యాల

పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలో శనివారం కట్టెల పొయ్యి పెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ మాట్లాడుతూ పది రోజులకు ఒకసారి గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ పేద ప్రజల జీవితాలతో బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఆటలాడుకుంటుందని అన్నారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘం నాయకురాళ్లు యాట లావణ్య, చిలుక సోని, పాక సునీత, కనుకవ్వ, మాధురి, రేణుక, సిద్దమ్మ లత, ఆశిమిత, విజయ తదితరులు పాల్గొన్నారు.